www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 166 బుధవారం, మార్చి 11, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400




## ఇంధన ధరలు దిగి వస్తాయి

**త్వరలోనే ఇరాన్ యుద్ధం ముగుస్తుంది**

**ట్రంప్ సంచలన ప్రకటన**

# మూడేళ్లలో పంచాయితీలకు శాశ్వత భవనాలు

**● హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరు ● వివిధ శాఖల అధికారులతో డిప్యూటి సిఎం భట్టి సమీక్ష**




**హైదరాబాద్,మార్చి 10 :** రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బడ్జెట్‌ను పురస్కరించుకుని మంగళవారం వివిధ శాఖల అధికారులు, మంత్రులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరుపై సమీక్షించారు. 'తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అదే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కల్పించే కోర్సులు ప్రవేశపెట్టాలి. గ్లోబల్ సమ్మిట్‌లో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలతో ఏటీసీ కోర్సులు ప్రారంభిస్తాము. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారానే జరగాలని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఐటీడీఏల సహకారంతో గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి. తెలంగాణ పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి. కవ్వాల్, శ్రీశైలం టైగర్ జోన్ల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు మిగతా2లో...




## రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

**- ఆందోళన చేస్తున్న రైతుల అరెస్ట్ దుర్మార్గం**
**- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్**

**హైదరాబాద్,మార్చి 10 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక్ సాగర్ కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు. సమస్యలపై ఆందోళన చేస్తే అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. ఇదేనా ప్రజాప్రభుత్వం తీరు అంటూ విమర్శలు గుప్పించారు. మంగళవారం కేంద్రమంత్రి మీడియాతో మిగతా2లో...

## ఇండిగో సీఈవో రాజీనామా..

**ఎండీకి అదనపు బాధ్యతలు అప్పగింత..!**



**న్యూఢిల్లీ,మార్చి 10:** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బెర్స్ రాజీనామా చేశారు. నిరుడు డిసెంబర్‌లో ఇండిగో చరిత్రలోనే తీవ్రమైన సంక్షోభం సమయంలో విమర్శల పాలైన ఆయన మిగతా2లో...

## దేశీయంగా 10శాతం ఎల్పిజి ఉత్పత్తి పెంపు

**- గ్యాస్ కంపెనీలకు కేంద్రం ఆదేశం- పెట్రో కంపెనీలతో కమిటీ ఏర్పాటు**
**- కృత్రిమ కొరత సృష్టిస్తే అత్యవసర చట్టం ప్రయోగం - కేంద్రమంత్రులతో ప్రధాని మోడీ అత్యవసర భేటీ- పెట్రో, గ్యాస్ నిల్వలు, సరఫరాలపై సమీక్ష**



**న్యూఢిల్లీ,మార్చి 10 :** దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ కొరత పెరుగుతున్న నేపథ్యంలో, కేంద్ర పెట్రోలియం శాఖ రంగంలోకి దిగింది. గ్యాస్ ఉత్పత్తిని తక్షణమే పెంచాలని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఇంధన కంపెనీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కనీసం 10శాతం గ్యాస్ ఉ త్పత్తిని పెంచాలని కేంద్రం ఆదేశించింది. ముఖ్యంగా అంతర్జాతీయ పరిణామాల వల్ల సరఫరాలో ఏర్పడిన ఆటంకాలను అధిగమించి, దేశీయ అవసరాలకు తగినంత స్టాక్ అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం సూచించింది. సామాన్య ప్రజలకు వంట గ్యాస్ మిగతా2లో...

## మిలియన్ మార్చ్‌కు 15 ఏళ్లు

**- ఉద్యమ ప్రస్తానంలో కీలక ఘట్టం :కెటిఆర్ ట్వీట్**



**హైదరాబాద్,మార్చి 10:** స్వరాష్ట్ర సాధన కోసం ట్యాంక్‌బండ్‌పై యావత్ తెలంగాణ ప్రజలు ఏకమై గర్జించి నేటికి 15 ఏళ్లు పూర్తయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తుచేశారు. స్వరాష్ట్ర సాధన కోసం నాడు ఉద్యమ ప్రస్థానం ఉవ్వెత్తున ఎగిసిందని, తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన కీలక ఘట్టాల్లో మిలియన్ మార్చ్ ఒకటని ఆయన పేర్కొన్నారు. 2011 మార్చి 10న మిలియన్ మార్చ్ సందర్భంగా నిర్బంధాలు, దిగ్బంధాలు, అడ్డంకులు, బ్యారీకేడ్‌లు, ఇనుపకంచెలు ఇవేవీ తెలంగాణ ఉద్యమకారుల స్ఫూర్తిని దెబ్బతీయలేకపోయాయని కేటీఆర్ ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. లక్షల గొంతుకలు తెలంగాణ రాష్ట్రం కోసం ట్యాంక్‌బండ్‌పై నినదించిన అద్భుత పోరాట రూపానికి నేటితో 15 ఏళ్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. తెలంగాణ అమరవీరులకు జోహార్లు, జై తెలంగాణ అంటూ తన పోస్టును ముగించారు. ఈ పోస్టుకు మిలియన్ మార్చి నాటి కొన్ని ఫొటోలను షేర్ చేశారు. కింది పోస్టులో ఆ ఫొటోలను మీరూ చూడవచ్చు..




## బెంగాల్లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

**- ఇసి ఆదేశాల మేరకే ఉద్యోగులు పనిచేయాలి**
**- అర్హులైన ఏ ఒక్కరి పేరూ తొలగించలేదు**
**- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్**

**కోల్‌కతా,మార్చి 10 :** ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఏ ఒక్క ఓటరును తొలగించేది లేదని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. పశ్చిమబెంగాల్‌లో స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా మిగతా2లో...

## 12న సర్పంచులు, చైర్మన్లు, మేయర్లకు శిక్షణ

**● ప్రజాపాలనపై ప్రతినిధులకు అవగాహన ● జిల్లా కలెక్టర్లతో సిఎస్ టెలి కాన్ఫరెన్స్**



**హైదరాబాద్,మార్చి 10 :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 12వ తేదీన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్లు, మేయర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించ నున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు , 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు ఆదేశించారు. జూన్ 12వ తేదీ వరకు నిర్వహి ంచే 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈనెల 12న కొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు నిర్వహించే శిక్షణా కార్యక్రమంపై నేడు జిల్లా మిగతా2లో...

# దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట

**ఏకంగా రూ. 8.8 లక్షల కోట్లతో ఆరు భారీ ప్రాజెక్టులు**

**జల్ జీవన్ మిషన్ పొడింపునకు మరో రూ.8.7 లక్షల కోట్ల**


**అంతర్జాతీయ విమానాశ్రయంగా మధురై ఎయిర్‌పోర్టు**

**రూ.2,905 కోట్లతో సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ ఫోర్‌లేన్ రోడ్డు**

**రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి**

**రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం-ఫరీదాబాద్ ల మధ్య 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు**

**కేంద్ర కేబినేట్ వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్**



**న్యూఢిల్లీ,మార్చి 10 :** ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ ఏకంగా రూ. 8.8 లక్షల కోట్ల విలువైన ఆరు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఇక జల్ జీవన్ మిషన్ పొడింపు కోసం మరో రూ. 8.7 లక్షల కోట్లను కేటాయించింది. మధురై ఎయిర్‌పోర్టును అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించేందుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మిగతా2లో...

# పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**● వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు ● త్వరలో ఎంజిఎం హాస్పిటల్ ప్రారంభం ● అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన ● యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు ● వరంగల్ నగరాభివృద్ధిపై జిల్లా ప్రజాప్రతినిధులు ● మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష**



**హైదరాబాద్,మార్చి 10 :**

వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగాపని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా అభివృద్ధిపై దేవాదాయ, అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖతో కలిసి సమీక్ష మిగతా2లో...

# దేశీయంగా 10శాతం ఎల్పిజి ఉత్పత్తి పెంపు

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులు కలగకుండా చూడటమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ఇరాన్ యుద్ధం భారత్‌లో చమురు ఆందోళనలు రేకెత్తిస్తోంది. దేశ ప్రజలకు ఇంధన, గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్రం చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీ నిర్వహించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురితో చర్చలు జరిపారు. ఎల్‌పీజీ ఉత్పత్తులు, సరఫరాపై సమీక్ష జరిపారు. ఇరాన్ యుద్ధం సామాన్యులపై ప్రభావం చూపకూడదని ప్రధాని మోదీ మంత్రులకు తెలిపారు. అలాగే యుద్ధంతో ఉత్పన్నమయ్యే అంతరాయాల గురించి చర్చించారని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు పరిశ్రమల నుంచి గ్యాస్‌ను మళ్లించడం ద్వారా ప్రజలకు గ్యాస్ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఇరవై ఒక్క రోజుల తర్వాత బుకింగ్‌లు జరిగేవి, ఇప్పుడు25 రోజులకు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలానే ఎల్పిజీ ఉత్పత్తిని 10 శాతం పెరిగిందని కేంద్ర వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ యుద్ధంతో హర్మూజ్ జలసంధి నుంచి నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు కృత్రిమ కొరత కలగకుండా కేంద్రం ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రయోగించింది. బ్లాక్ మార్కెటింగ్, నిల్వలను నియంత్రించే ఉద్దేశంతో పెట్రోలియం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో దాదాపు రెండున్నర లేదా మూడు రోజుల్లో వినియోగదారులకు గ్యాస్ సరఫరా జరిగేది, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అదే సమయం పడుతుందని వర్గాలు తెలిపాయి. అన్ని శుద్ధి కర్మాగారాలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయి,

దేశవ్యాప్తంగా ప్రతిరోజూ దాదాపు 60 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయని కేంద్ర వర్గాలు చెబుతున్నాయి. దేశంలో ఎల్‌పీజీ కొరత లేదని, సరఫరాను స్థిరీకరించామని కేంద్ర ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా దేశంలో పలు హోటళ్లు, రెస్టారంట్లు మూతపడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనల నేపథ్యంలో కేంద్రం నుంచి స్పందన వచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రిఫైనరీలు ఎల్‌పీజీ ఉత్పత్తిని 10శాతం మేర పెంచాయని పేర్కొన్నాయి. కృత్రిమ కొరతను నిరోధించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. ఎల్‌పీజీ సరఫరా విషయంలో సమస్యలను అర్థం చేసుకునేందుకు చమురు మార్కెటింగ్ కంపెనీలు వివిధ రెస్టారెంట్ అసోసియేషన్లతో మాట్లాడుతాయి. ఇందుకోసం ఐఓసీ, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో ఓ కమిటీ ఇప్పటికే ఏర్పాటైంది. హోటళ్లు, రెస్టారంట్ల అవసరాలకు తగ్గట్టుగా కమిటీ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే కొన్నిరోజుల వ్యవధిలోనే దేశీయ ఎల్‌పీజీ ఉత్పత్తి 10 శాతం మేర పెరిగింది. ఎల్‌పీజీ, ఎల్‌ఎన్‌జీ కన్‌సైన్‌మెంట్ వివిధ వనరుల నుంచి వస్తోంది. కొత్త కన్‌సైన్‌మెంట్ కూడా వచ్చే అవకాశం ఉంది. పెట్రోలియం ఉత్పత్తుల విషయంలో మనం గతంలో సంక్షోభ పరిస్థితులు ఎదుర్కొన్నాం కానీ.. ఇప్పుడు అలాంటివి ఏమీ లేవు. ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణకు ముందువలే భారత రిఫనరీలు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి. మన ముడిచమురు దిగుమతుల్లో 70 శాతం హర్మూజ్ జలసంధి నుంచి కాకుండా ఇతర వనరుల నుంచి సమకూరుతున్నాయి. ఇక సంక్షోభం తర్వాత ఇతర దేశాల కంటే మనమే మెరుగ్గా మనం కోలుకుంటాం. అంతేగాకుండా శుద్ధిచేసిన చమురు ఎగుమతులను నియంత్రించడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

# దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

ఇక సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ మధ్య రూ.2,905 కోట్లతో నాలుగు లైన్ల రహదారి, రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం-ఫరీదాబాద్ సెక్షన్‌ను కలిపే 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడమే కాకుండా, సామాన్యుల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచనున్నాయి. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న ఈ సంస్కరణలు భవిష్యత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీలో అత్యంత కీలకమైన నిర్ణయం 'జల జీవన్ మిషన్ 2.0' ప్రారంభం. దీని కోసం ప్రభుత్వం సుమారు రూ. 8.7 లక్షల కోట్లను కేటాయించింది. 2019లో ప్రారంభమైన మొదటి దశలో ఇప్పటికే 81 శాతం గ్రామీణ గృహాలకు కుళాయి కనెక్షన్లు అందగా, ఇప్పుడు రెండో దశ ద్వారా మిగిలిన ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కాకుండా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారించనున్నారు. అదనంగా లక్షల కోట్ల రూపాయల కేంద్ర సాయాన్ని పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. తమిళనాడులోని ఆధ్యాత్మిక, చారిత్రక నగరమైన మధురైకి కేంద్రం అంతర్జాతీయ స్థాయి గుర్తింపు నిచ్చింది. మధురై విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటిస్తూ తీసుకున్న నిర్ణయం దక్షిణ తమిళనాడు అభివృద్ధికి సరికొత్త రెక్కలు తొడిగింది. దీనివల్ల మీనాక్షి అమ్మన్ ఆలయం, రామేశ్వరం వంటి పుణ్యక్షేత్రాలకు వచ్చే విదేశీ పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. అంతేకాకుండా, మధురై చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక, విద్యా , వైద్య హబ్‌లకు అంతర్జాతీయ స్థాయి అనుసంధానం లభించి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. రైళ్ల రద్దీని తగ్గించి, రవాణా సామర్థ్యాన్ని పెంచేందుకు రూ. 4,474 కోట్ల వ్యయంతో రెండు ప్రధాన రైల్వే ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించింది. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లోని సాయింతియా-పాకూర్ , సంత్రాగచి-ఖరగ్‌పూర్ విభాగాల్లో నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ అదనపు లైన్ల వల్ల కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, బొగ్గు , ఇతర సరుకు రవాణా కూడా వేగవంతం కానుంది. ఇది భారతీయ రైల్వేల నిర్వహణ సామర్థ్యా న్ని పెంచడంలో ఒక మైలురాయిగా నిలవనుంది. రవాణా రంగాన్ని బలోపేతం చేసే క్రమంలో మధ్యప్రదేశ్‌లో కొత్తగా ఫోర్ లేన్ కారిడార్ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్‌హెచ్-752డి పరిధిలో బద్నావర్ నుండి తిమర్వానీ వరకు 80 కిలోమీటర్ల మేర నిర్మించబోయే ఈ రహదారి ఉజ్జయిని నగరాన్ని ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేతో నేరుగా అనుసంధానిస్తుంది. దీనితో పాటు, ఉత్తరప్రదేశ్‌లోని జేవార్ విమానాశ్రయాన్ని ఫరీదాబాద్‌తో కలిపే ఎలివేటెడ్ రోడ్డు ప్రాజెక్టును కూడా ఆమోదించారు. ఈ నిర్ణయాలన్నీ కలిపి దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ప్రయాణ సమయా న్ని తగ్గించడమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తాయని అశ్వినీ వైష్ణవ్ అన్నారు.

# దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

ఇక సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ మధ్య రూ.2,905 కోట్లతో నాలుగు లైన్ల రహదారి, రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం-ఫరీదాబాద్ సెక్షన్‌ను కలిపే 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడమే కాకుండా, సామాన్యుల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచనున్నాయి. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న ఈ సంస్కరణలు భవిష్యత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీలో అత్యంత కీలకమైన నిర్ణయం 'జల జీవన్ మిషన్ 2.0' ప్రారంభం. దీని కోసం ప్రభుత్వం సుమారు రూ. 8.7 లక్షల కోట్లను కేటాయించింది. 2019లో ప్రారంభమైన మొదటి దశలో ఇప్పటికే 81 శాతం గ్రామీణ గృహాలకు కుళాయి కనెక్షన్లు అందగా, ఇప్పుడు రెండో దశ ద్వారా మిగిలిన ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కాకుండా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారించనున్నారు. అదనంగా లక్షల కోట్ల రూపాయల కేంద్ర సాయాన్ని పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. తమిళనాడులోని ఆధ్యాత్మిక, చారిత్రక నగరమైన మధురైకి కేంద్రం అంతర్జాతీయ స్థాయి గుర్తింపు నిచ్చింది. మధురై విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటిస్తూ తీసుకున్న నిర్ణయం దక్షిణ తమిళనాడు అభివృద్ధికి సరికొత్త రెక్కలు తొడిగింది. దీనివల్ల మీనాక్షి అమ్మన్ ఆలయం, రామేశ్వరం వంటి పుణ్యక్షేత్రాలకు వచ్చే విదేశీ పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. అంతేకాకుండా, మధురై చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక, విద్యా , వైద్య హబ్‌లకు అంతర్జాతీయ స్థాయి అనుసంధానం లభించి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. రైళ్ల రద్దీని తగ్గించి, రవాణా సామర్థ్యాన్ని పెంచేందుకు రూ. 4,474 కోట్ల వ్యయంతో రెండు ప్రధాన రైల్వే ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించింది. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లోని సాయింతియా-పాకూర్ , సంత్రాగచి-ఖరగ్‌పూర్ విభాగాల్లో నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ అదనపు లైన్ల వల్ల కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, బొగ్గు , ఇతర సరుకు రవాణా కూడా వేగవంతం కానుంది. ఇది భారతీయ రైల్వేల నిర్వహణ సామర్థ్యా న్ని పెంచడంలో ఒక మైలురాయిగా నిలవనుంది. రవాణా రంగాన్ని బలోపేతం చేసే క్రమంలో మధ్యప్రదేశ్‌లో కొత్తగా ఫోర్ లేన్ కారిడార్ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్‌హెచ్-752డి పరిధిలో బద్నావర్ నుండి తిమర్వానీ వరకు 80 కిలోమీటర్ల మేర నిర్మించబోయే ఈ రహదారి ఉజ్జయిని నగరాన్ని ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేతో నేరుగా అనుసంధానిస్తుంది. దీనితో పాటు, ఉత్తరప్రదేశ్‌లోని జేవార్ విమానాశ్రయాన్ని ఫరీదాబాద్‌తో కలిపే ఎలివేటెడ్ రోడ్డు ప్రాజెక్టును కూడా ఆమోదించారు. ఈ నిర్ణయాలన్నీ కలిపి దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ప్రయాణ సమయా న్ని తగ్గించడమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తాయని అశ్వినీ వైష్ణవ్ అన్నారు.

# మూడేళ్లలో పంచాయితీలకు శాశ్వత భవనాలు

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించాలి. ప్రభుత్వం ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధిపై చర్యలు తీసుకుంటుంది. డ్రగ్స్ మహమ్మారి నివారణకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. డ్రగ్స్ దుష్ప్రభావాలపై కళారూపాల ద్వారా యువతకు అవగాహన కల్పించాలి' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇదిలావుంటే రాష్ట్రంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధుల పాత్రను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్జడెట్ వినియోగం, వచ్చే ఏడాది బ్జడెట్ ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించారు. విభాగాల వారీగా అధికారులు బ్జడెట్ ప్రతిపాదనలు సమర్పించగా వాటిలో పలు మార్పులు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను పూర్తి స్థాయిలో విడుదల చేయించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒక్క రూపాయి కూడా. పెండింగ్ పడకుండా, వెనక్కి పోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్దేశిరచారు. గత ప్రభుత్వ నిర్ణయాల కారణంగా గ్రామాలకు కేంద్ర నిధులు చాలా వరకు పెండింగ్లో ఉన్నాయని, ఈనేపథ్యంలో రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన వాటాను సాధించాలని అధికారులకు దిశానిర్దేశరా చేశారు. కేంద్రానికి రాష్ట్రం భారీగా పన్నులు చెల్లిస్తున్న నేపథ్యంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులను సమర్థంగా సాధించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు చేస్తే అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు ఉండవన్నారు. ముఖ్యంగా కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు పెండింగ్లో ఉన్నాయని, అవసరమైన యుటిలిటీ సర్టిఫికెట్లు సమర్పించి వాటిని త్వరగా విడుదల చేయించు కోవాలన్నారు. 99 రోజుల ప్రణాళికల్లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నంబర్ వన్ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. జిల్లాల వారీగా నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనాలను త్వరితగతిన పూర్తి వేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నాటికి ఈ భవ నాలను ప్రారం భించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆనంతరం వాటర్ షెడ్ డెవలప్మెంట్ కార్యక్రమంపై మంత్రి సమీక్ష నిర్వహించారు.

# ఇంధన ధరలు దిగి వస్తాయి

**వాషింగ్టన్,మార్చి 10 :** ఇరాన్‌పై యుద్ధం కొనసాగుతుందని,వెనక్కి తగ్గేది లేదన్న ట్రంప్ కొంత మెత్త బడ్డారు. వెనక్కి తగ్గుతున్నట్లుగా కనిపిస్తున్నారు. ఇరాన్ కూడా గట్టి హెచ్చరికలు చేయడంతోనో ఏమో యుద్ధానికి త్వరలోనే ముగింపు దొరుకుతుందని అన్నారు. ఇరాన్ యుద్ధం త్వరలోనే ముగుస్తుందని, చమురు ధరలు కిందకు దిగి వస్తాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడానికి చేరువలో ఉన్నామని, ఇరాన్‌పై దాడిని, మధ్యప్రాచ్యంలోని చెడును వదిలించడానికి అమెరికా చేసిన విహారయాత్రగా ట్రంప్ అభివర్ణించారు. ఆ విహారయాత్ర స్వల్పకాలికంగానే ఉంటుందని తెలిపారు. మియామి గోల్ఫ్ క్లబ్‌లో రిపబ్లికన్ చట్ట సభ్యులతో జరిగిన సమావేశంలో ట్రంప్ ప్రసంగించారు. 'ఇరాన్ యుద్ధం ఈ వారంలోనే ముగుస్తుందా' అనే ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. 'లేదు. కానీ త్వరలోనే ముగుస్తుంది' అని జవాబిచ్చారు. 'మా సైనిక లక్ష్యాన్ని పూర్తి చేసే దిశగా పెద్ద అడుగులు వేస్తున్నాం. ఇరాన్‌లోని బలగాలను పూర్తిగా తుడిచిపెట్టేశాం. అంతర్జాతీయ చమురు సరఫరాకు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించేది లేదు. అలా చేస్తే ఇరాన్‌ను పూర్తిగా ధ్వంసం చేస్తాం' అని ట్రంప్ హెచ్చరించారు. మెరికా, ఇజ్రాయెల్‌పై దాడిని పొడిగించేందుకు ఇరాన్‌కు తగినంత సామర్థ్యం లేదు కాబట్టి, యుద్ధం త్వరలోనే ముగిసిపోతుందని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడంతో ఆయన వారసుడిగా మొజ్తాబా ఖమేనీ ఎంపికైనట్టు వార్తలు వస్తున్నాయి. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా మొజ్తాబాను ఎంపిక చేయడం పట్ల తాను చాలా నిరాశ చెందానని, అయితే కొత్త సుప్రీం లీడర్‌పై దాడి చేసే ఉద్దేశం తనకు లేదని ట్రంప్ తెలిపారు.

# ఇండిగో సీఈవో రాజీనామా..

(మొదటి పేజీ తరువాయి)

ఎట్టకేలకు సీఈఓ బాధ్యతల నుంచి మంగళవారం వైదొలిగారు. పీటర్ తప్పుకున్నందున తదుపరి సీఈవో ఎవరు? అనే ప్రశ్న ఎదురవ్వకుండా చూసుకుంది యాజమాన్యం.ఇండిగో సంక్షోభం సమయంలో తీవ్ర విమర్శల పాలైన సీఈవో పీటర్ అల్బెర్స్ మూడు నెలల తర్వాత రాజీనామా చేశారు. ఇప్పటికిప్పుడు కొత్తవారిని నియమించకుండా.. తాత్కాలిక సీఈవోగా రాహుల్ భాటియా కొనసాగుతారని ఇండిగో తెలిపింది. ప్రస్తుతం మేనేజింగ్ డైరెక్టర్‌గా సేవలందిస్తున్న భాటియా కొన్ని రోజులు తమ కంపెనీ వ్యవహారాలను చూసుకుంటారని సంస్థ పేర్కొంది. **2,507 విమానాలను రద్దు**

నిరుడు డిసెంబర్ ప్రారంభంలో ఇండిగో సంస్థ తీవ్రమైన సంక్షోభాన్ని చవిచూసింది. విమాన విధుల సమయ పరిమితి(ఎఫ్‌డీటీఎల్) ఆచరణలో సంస్థ సన్నద్ధతలోపంతోనే సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. డిసెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకూ.. మూడు రోజుల వ్యవధిలోనే 2,507 విమానాలను రద్దు చేశారు. ఫలితంగా పలు విమానాశ్రయాల్లో 3 లక్షలకు మందికిపైగా ప్రయాణికులు పడిగాపులు కాస్తూ తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. ఇండిగో సంక్షోభంపై కేంద్రప్రభుత్వం అత్యున్నత స్థాయి విచారణకు ఆదేశించింది. సీఈఓగా పీటర్ ఎల్బెర్స్ విఫలమయ్యారని మీడియా కథనాలు ఆయనపై దుమ్మెత్తిపోశాయి. దాంతో.. ఆయన వీడియో మెసేజ్‌తో ప్రయాణికులకు క్షమాపణలు తెలిపారు.

# బెంగాల్లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలు జరపడానికే ఎన్నికల సంఘం మొదటి ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. ఎన్నికల పక్రియలో ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈసీ ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉంటుందని, ఎలాంటి లోటుపాట్లను సహించేది లేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు, అధికారులతో వరుస సమావేశాల అనంతరం మీడియాతో సీఈసీ మంగళవారంనాడు మాట్లాడారు.పశ్చిమబెంగాల్‌లో 80,000 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వీటిలో 61,000 బూత్‌లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయని సీఈసీ చెప్పారు. ఓటింగ్ పక్రియలో పారదర్శకత, అవకతవకల నిరోధానికి అన్ని పోలింగ్ బూత్‌లలో వెబ్‌కాస్టింగ్ పక్రియ అమలు చేస్తామని తెలిపారు. రాజ్యాంగం ప్రకారమే ఎస్‌ఐఆర్ పక్రియ నిర్వహించామని, పూర్తిగా పారదర్శకతంగా జరిగిందని తెలిపారు. ఢిల్లీ వెళ్లిన తర్వాత ఎన్నికల కమిషన్ సమీక్షా సమావేశం జరుపుతుందని చెప్పారు. పశ్చిమబెంగాల్‌లో హింస మరియు బెదిరింపులకు తావు లేకుండా ఎన్నికలు జరిగేలా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని జ్ఞానేష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణపై ఇసి రెండు రోజుల పాటు సమీక్ష సమావేశాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని చట్ట అమలు సంస్థలు భయం లేదా పక్షపాతం లేకుండా వ్యవహరించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఓటింగ్ శాతం అధికంగా ఉందని, ఓటర్లు మరియు ప్రజలు రాజ్యాంగాన్ని గౌరవిస్తారని అన్నారు.

# రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే వారిని అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగాపూర్, తంగళ్లపల్లి మండలానికి నీళ్లిచ్చే కాలువ పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని కేంద్రమంత్రి ప్రశ్నించారు. రూ.3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా పనులు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. కాలువ పనులు పూర్తి చేసి ఉంటే 9,500 ఎకరాలకు సాగునీరు అందేదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నన్నాళ్లు రంగనాయక్ సాగర్ ద్వారా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ రైతు ద్రోహి అని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాల వల్ల రైతులు వరుసగా పంటలు నష్టపోతున్నారని కేంద్రమంత్రి అన్నారు. తక్షణమే పనులు ప్రారంభించకపోతే ఆయా ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. న్యాయం చేయాలని అడిగిన రైతులను అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. రైతులకు సంఘీభావం తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపీ సహా పార్టీ నాయకులను స్టేషన్‌కు తరలించడం అక్రమమని కేంద్రమంత్రి తీవ్రంగా మండిపడ్డారు. రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తక్షణమే రైతులను, బీజేపీ నేతలను బేషరతుగా విడుదల చేయాలన్నారు. రంగనాయక్ సాగర్ 11వ ప్యాకేజీ నుంచి ఎల్ఎం 4, ఎల్ఎం 6 ద్వారా కాలువ పనులను పూర్తి చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# 12న సర్పంచులు, చైర్మన్లు, మేయర్లకు శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, మున్సిపల్ పరిపాలన కార్యదర్శి టి.కె శ్రీదేవి, సెర్ప్ సీఈఓ దివ్య, ప్రణాళికా శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేస్తేనే ఉత్తమ ఫలితాలు వచ్చి ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి పదే పదే ఉటంకిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలకు ఏవిధంగా నైతే ప్రామాణికమైన ఫలితాలు అందుతాయో, ఆ కోణంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఎ÷-లాగ్ షిప్ కార్యక్రమాలు, కేంద్ర ప్రాయోజిత పథకాలు , ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగేలా ఉండాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 12,700 గ్రామా పంచాయతీలు, 110 మున్సిపల్ సంస్థలున్నాయని, వీటన్నింటిలో 15000 మంది ప్రజాప్రతినిధులున్నారని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవానికి మంత్రులు, ఎం.పీ లు , ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లను కూడా ఆహ్వానించాలని సి.ఎస్ స్పష్టం చేశారు. జిల్లా లోని వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలిపే ఫోటో ప్రదర్శనను కూడా వేదిక వద్ద ఏర్పాటు చేయాలన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు ÷ల్లె క్లియరెన్స్, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు జిల్లా కలెక్టర్లను రామకృష్ణా రావు అభినందించారు.

## ఢిల్లీలో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి లక్ష్మీదేవి పేట గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి



**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 10(పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి ప్రతిభకు గాను ఢిల్లీలో మార్చి 10 నుండి 13 వరకు జరిగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి వంశావతి మంగళ వారం వెళ్లడం జరిగింది గ్రామ అభివృద్ధికి ఆమె చేసిన కృషి గాను ఈ గౌరవం లభించింది ఈ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మహిళా సాధికారత సమాన హక్కుల పై ప్రసంగం ఉండనుందని ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ సీతక్క కు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ కు జిల్లా పంచాయితీ రాజ్ శాఖ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్

## దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు పాత నేరస్తులు అరెస్టు.



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మార్చి 10 (పీపుల్స్ న్యూస్) :** రాత్రి వేళల్లో ఇళ్ల దొంగతనాలు , ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు పాత నేరస్థులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... అంబర్‌పేట్ , కేసీఆర్ నగర్కు చెందిన మునితాని అమర్ రాజ్ కుమార్ రెడ్డి ఏ డాల్ ఏ అమరాజ్ కుమార్ రెడ్డి, (28) పాత నేరస్థుడు , న్యూ బాబా నగర్, షాహీన్ నగర్ కు చెందిన అబ్దుల్ లతీఫ్ ఖాన్ ఏ సల్మాన్ ఏ గుజ్జా(32) , బండ్లగూడ, మొహమ్మద్ నగర్ కు చెందిన గులాం హుస్సేన్ ఖాన్ ఏ రెహాన్ ఖాన్ ఏ రబ్బానీ, ( 32) , ఉప్పుగూడ కు చెందిన గోపాలపురం ప్రణీత్ చారి ఏ లడ్డు, (24) (రిసీవర్) లు దొంగతనాలకు పాల్పడుతున్నారు. ప్రధాన నిందితుడు మునితాని అమర్ రాజ్ కుమార్ రెడ్డి ఒక పాత నేరస్థుడు. 2010 నుండి ఇతడు సుమారు (88) ఇళ్ల దొంగతనాలు మరియు ఇతర ఆస్తి నేరాలకు పాల్పడ్డాడు. గతంలో మీర్‌పేట్ పోలీసులు ఇతనిపై రెండుసార్లు పీడీ (ాణ) యాక్ట్ నమోదు చేశారు. జైలు నుండి విడుదలైన తర్వాత, 2025లో చేవెళ్ల పోలీసులు ఇతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. తిరిగి జనవరి 2026లో బెయిల్‌పై విడుదలైనప్పటికీ, ఇతడు తన ప్రవర్తన మార్చుకోలేదు.అమర్ రాజ్ కుమార్ రెడ్డి, అబ్దుల్ లతీఫ్ ఖాన్ మరియు గులాం హుస్సేన్ ఖాన్‌లతో కలిసి ఒక ముఠాగా ఏర్పడి, ఉప్పల్ , కీసర ప్రాంతాల్లో మళ్లీ దొంగతనాలకు పాల్పడటం మొదలుపెట్టారు. పక్కా సమాచారం , సాంకేతిక ఆధారాలతో కమిషనర్ టాస్క్‌ఫోర్స్ (చార్మినార్ జోన్) కీసర పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు తమ నేరాలను అంగీకరించారు. దొంగిలించిన బంగారం, వెండి వస్తువులను గోపాలపురం ప్రణీత్ చారికి విక్రయించినట్లు తెలపడంతో, అతనిని కూడా అరెస్ట్ చేసి 65 గ్రాముల బంగారు ఆభరణాలు, 400 గ్రాముల వెండి వస్తువులు మరియు (03) ద్విచక్ర వాహనాలు స్వాధీనం -- మొత్తం విలువ సుమారు రూ. 13 లక్షలు సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. అమర్ రాజ్ కుమార్ రెడ్డిపై ఉన్న 4 పెండింగ్ నాన్-బెయిలబుల్ వారంట్ల లను కూడా అమలు చేశారు. ఈ ఆపరేషన్‌ను ఎస్. సైదాబాబు (ఇన్‌స్పెక్టర్, చార్మినార్ జోన్ టాస్క్‌ఫోర్స్) పర్యవేక్షణలో, ఎస్.ఐలు కె. రామారావు, ఎం. మహేష్, కె. స్వామి, కానిస్టేబుల్ టి. ప్రశాంత్ కీసర పోలీస్ సిబ్బంది విజయవంతంగా నిర్వహించారు.

## హెచ్.ఎ.ల్ లో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు








**కూకట్ పల్లి, మార్చి 10 (పీపుల్స్ న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం హెచ్.ఎ.ల్ లో గుర్తింపు యూనియన్ హెచ్.ఎ.డబ్ల్యు యూనియన్ ఆధ్వర్యంలో మేనేజ్మెంట్ సహకారంతో వెల్ఫేర్ ఫండ్ సౌజన్యంతో హెచ్.ఎ.ల్ ఆడిటోరియం లో మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పరిశ్రమ ఈడి రామ్మోహనరావు, చీఫ్ ఆఫ్ ప్రాజెక్ట్స్ మురళీకృష్ణ,డిజైన్ జనరల్ మేనేజర్ సతీష్ కుమార్ గారు ముఖ్య అతిథులు గా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళా కార్మికులు, అధికారులు, అప్రెంటిస్ ట్రైనీలు తమ ఆట పాటలతో ప్రేక్షకులను కనువిందు చేశారు. ముఖ్య అతిదులు మాట్లాడుతూ ప్రతి మగాడి విజయం వెనుక మహిళ ఉంటారని ఈ రోజు మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందుకు వెళుతున్నారని ఒక తల్లిగా, చెల్లిగా, అక్కగా, భార్య గా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎ.ల్ డీజీయం హెచ్.ఆర్ సూర్యకాంత్ రౌత్, చీఫ్ మేనేజర్ ప్రహ్లాద్, యూనియన్ అధ్యక్షుడు మరియు కన్వీనర్ కె. వెంకటాద్రి,గౌరవ అద్యక్షుడు విజయప్రసాద్, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, గణేష్,చంద్రరావు నాయక్,డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రామచందర్, మహిళ నాయకులు మంజుల,జాహ్నవి, భారతి, లత, నీలవేణి,భాగ్య, సునీత, గ్యానేశ్వర్ , బాబీ, నాగార్జున, సుధీర్, వెంకటేశ్, వేణుగోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కుమార్, ప్రవీణ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి భాగస్వామ్యంతో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా 2 కే రన్ ఏర్పాటు... 2 కే రన్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్మన్.

**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 10(పీపుల్స్ న్యూస్):**అందరి భాగస్వామ్యంతో జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేస్తామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ములుగు పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నగరంలో 2 కే రన్ నిర్వహించారు.ప్రభుత్వ ఆసుపత్రి జంక్షన్ బండారుపల్లి రోడ్డు నుంచి చేపట్టిన ఈ పరుగును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్ర కళ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.ప్రభుత్వ ఆసుపత్రి జంక్షన్ బండారుపల్లి రోడ్డు ప్రధాన మార్గం మీదుగా జీవాంతరావు పల్లి ఎక్స్ రోడ్డు నుండి తిరిగి ప్రభుత్వ ఆసుపత్రి జంక్షన్ వరకు 2 కే రన్ కొనసాగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి 2కే రన్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంచేందుకు ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు.




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను చాటేలా కార్యక్రమాలు అమలు చేయాలని అధికారులకు సూచించారు. వివిధ వర్గాల ప్రజలకు పెద్ద ఎత్తున మేలు చేకూరేలా సమర్ధవంతంగా కార్యక్రమాలు అమలు చేయాలని, అందరినీ భాగస్వాములు చేయాలని సూచించారు. నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది ములుగు మున్సిపల్ కు మంచి పేరు తేవాలన్నారు. వైద్య శాఖతో సమన్వయం చేసుకుని మహిళలు అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా, 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ నిరోధం కోసం హెచ్.పీ.వీ వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు





మెరుగైన సేవలు అందించి చక్కటి పేరు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది, యువత, తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బగూడెం క్రాస్ నుండి జాలు రోడ్డువరకు తక్షణమే నిధులు మంజూరు చేసి మొరం పోయాలి

### ఈరోడ్డు విషయం పైన అధికారుల నిర్లక్ష్యం విడాలి. రోడ్డు పరిస్థితి పైన సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేసిన ప్రజలు సిపిఎం ఏజెన్సీ నేత గుండెబోయిన రవి గౌడ్ ఈరోడ్డు విషయం పైన మంత్రిసీతక్క కు ప్రత్యేక విజ్ఞప్తి చేసిన రవిగౌడ్

**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 10 (పీపుల్స్ న్యూస్)**ములుగు మండలంలోని పెగడపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బగూడం క్రాస్ నుండి పంట పొలాలకు జాలు వరకు రెండు కిలోమీటర్ల రోడ్డు ఉంది ఈ రోడ్డు సర్వాపురం. పెగడపల్లి. రాయిని గూడెం గ్రామపంచాయతీల (ప్రజలు) రైతులకు వంద ఎకరాలకు పైన పంట పొలాలు ఉన్నాయి. నిరంతరం ఈ రోడ్డు నుండి వందమందికి పైగా వారిపంట పొలాలకు పోతుంటారు.కనీసం పిండి బస్తాలు కూడ పట్టుకొని పోవడానికి వీలు లేకుండా ఈ రోడ్డు ఇబ్బందిగా ఉందని అలాగే ఉపాధి హామీ పనులు కూడ ఈ ఏరియాలో నే ఎక్కువ గా జరుగుతున్నాయాని రోడ్డు మొత్తం కంకర తేలి కనీసం నడవలేని స్థితిలో ఉంది. టూ వీలర్ కూడ పోలేని పరిస్థితి ఉంది.. ఈ



విషయమై అనేకసార్లు పెగడపల్లి గ్రామ పంచాయతీకార్యా లయం తీర్మానం చేసి ఐ టి డి ఏ పి ఓ కు జిల్లా కలెక్టర్ కు అనేక సార్లు వినతి పత్రాలు ఇచ్చిన కూడా నేటికీ నిధులు మంజూరు కాలేదని సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఐటీడీ ఏ అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి ఈ రోడ్డుకు రైతుల ఉపయోగంకోసందుబ్బగూడెం క్రాస్ నుండి జాలు వరకు రెండు కిలోమీటర్లు మొరం పోసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చెరుకుల సాంబయ్య ఈసం ముత్తారావు బద్దుల సాగర్ తోట కమలాకర్. లక్ష్మి నర్సు. బద్దుల రవి. కొమ్మాలు.





సదయ్య.రజిత. తోట లక్ష్మి తో పాటు 20 మంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 10 (పీపుల్స్ న్యూస్):**రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందని మొదటి విడతలో మంజూరు అయిన లబ్ధిదారులు తమ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 99 రోజులు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వెంకటాపూర్ మండల కేంద్రంలో,నల్ల గుంట, ఎల్లారెడ్డి పల్లె గ్రామాలలోని నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను, గ్రామాల్లో జరుగుతున్న పరిశుభ్రత కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెంకటాపూర్, నల్ల గుంట, ఎల్లారెడ్డి పల్లె, గ్రామాల్లో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ,వాటిలో ఎన్ని ఇండ్లు నిర్మాణాలు పూర్తి అయ్యాయని, మిగిలినవి ఏ.ఏ దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ ను లబ్ధిదారులకు తక్కువ ధరకు ఇప్పించి ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు నిర్మాణం అయినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయా అని ఆరా తీశారు. ఏ కారణాల చేత ఇండ్ల నిర్మాణాలు పెండింగ్ లో ఉన్నాయి అనే అంశాలను



అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలో మిగిలి ఉన్న నిర్మాణ పనులను కూడా పూర్తి చేస్తే చివరి బిల్లు కూడా వస్తుందని త్వరగా పూర్తి చేసుకొని ఉగాది పండుగ వరకు గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు. మంజూరు చేసిన ఇళ్లను లబ్ధిదారులు ఏప్రిల్ నెలలో పనులు ప్రారంభించక పోతే రద్దు చేసే అవకాశం ఉంటుందని అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ ఇల్లు మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రత ద్వారా అనేక రకాల సీజనల్ వ్యాధులను నివారించవచ్చని అన్నారు.పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు కూడా ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని స్వచ్ఛమైన పరిసరాల నిర్మాణానికి సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి సూర్యనారాయణ,





వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ, రామప్ప ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మెన్ మిల్కురి ఐలయ్య, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోతుగల్లు శివార్లో ఇష్టారాజంగా ఇసుక దందా

### పర్మిషన్ లేని ఇసుక క్వారీ అడుగంటిపోయిన భూగర్భ జలాలు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్

**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 10 (పీపుల్స్ న్యూస్):** మొగుళ్లపల్లి మండలం లోని పోతుగల్ గ్రామ శివారులో చలివాగులో ఎలాంటి ఇసుక క్వారీ పర్మిషన్ లేకుండా ఇష్టానుసారంగా ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు చలివాగులో సుక్క నీరు లేకుండా ఎండిపోయినది చలివాగు ప్రవహిక ప్రాంతాల్లో ఉన్నటువంటి రైతుల పొలాల్లో నీరు అందక ఉన్న బోర్లు ఎత్తిపోయే ప్రమాదం ఉన్నది పొలాలు ఇప్పటికే కొన్ని ఎండిపోతా ఉన్నాయి పొట్టకచ్చిన పొలాలకు ఈ సమయంలో నిరంతకపోతే రైతులు ఆరుకాలం పెట్టినటువంటి పెట్టుబడి రాక చేతికి వచ్చిన పొలం ఎండిపోతుంటే రైతులు లబోదిబో అనే పరిస్థితి దాపురించింది కానీ ఇసుక మాత్రం ఇష్టానుసారంగా తరలించడం వల్లనే భూగర్భ జలాలు అడగండి పోయి ఉన్న బోర్లు ఎత్తిపోతవున్నాయి తక్షణమే జిల్లా కలెక్టర్ గారు స్పందించి





ఇసుక దందాను అరికట్టాలని డిమాండ్ చేస్తా ఉన్నాం . ఎండిపోతున్న పొలాలకు నీరు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని రైతులను ఆదుకోవాలని అక్రమంగా తరలిస్తున్నటువంటి ఇసుక





బకాసురుల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు... ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి అంబాల అశ్వద్ధామ అజయ్ పాల్గొన్నారు

## ఏపీలో పంచాయతీల పునర్ వర్గీకరణ.. మొత్తం 4 కేటగిరీలుగా విభజన, కొత్తగా రూర్బన్ పంచాయతీలు




**అమరావతి, మార్చి 10:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ పంచాయతీల పునర్ వర్గీకరణ కు అనుమతించింది.. వర్గీకరణ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. గ్రామ పంచాయతీల పునర్ వర్గీకరణ జనాభా, ఆదాయం ఆధారంగా ఉంటుంది. ప్రస్తుతం మూడు రకాలుగా గ్రామ పంచాయతీలు ఉన్నాయి.. ఇకపై అవి నాలుగు రకాలు కానున్నాయి. కొత్తగా రూర్బన్ పంచాయతీని తీసుకొచ్చింది ప్రభుత్వం.. కొత్తగా తీసుకొచ్చిన రూర్బన్ పంచాయతీలో పట్టణ తరహాలో సదుపాయాలు కల్పిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీల పునర్ వర్గీకరణ వివరాలు ఇలా ఉన్నాయి.రూర్బన్ పంచాయతీలలో10 వేలకు పైగా జనాభా ఉంటారు.. వార్షిక ఆదాయం రూ.కోటి కంటే ఎక్కువ ఉండాలి. అదే గిరిజన ప్రాంతాల్లో జనాభా 5 వేల కంటే ఎక్కువ ఉండాలి. రెండోది గ్రేడ్-1 పంచాయతీలు.. ఇక్కడ జనాభా 3 వేల నుంచి 10 వేల మధ్య ఉంటారు. పంచాయతీ వార్షిక ఆదాయం రూ.30 లక్షల కంటే ఎక్కువ.. రూ.కోటి కంటే తక్కువగా ఉండాలి. అదే గిరిజిన ప్రాంతాల్లో జనాభా 2,500 నుంచి 5వేల మధ్యలో ఉంటే చాలు. మండల ప్రధాన కేంద్రం పంచాయతీ గ్రేడ్-1 కిందకు రానుంది. మూడోది గ్రేడ్-2 పంచాయతీలు.. ఇక్కడ జనాభా 2 వేల కంటే తక్కువమంది ఉంటారు. అదే గిరిజన ప్రాంతాల్లో అయితే 1,500 నుంచి 2వేల లోపు జనాభా ఉండాలి. నాలుగోది గ్రేడ్-3 పంచాయతీలు.. ఇక్కడ జనాభా 1,500 కంటే తక్కువ ఉంటారు. ఇలా మొత్తం నాలుగు రకాలుగా పంచాయతీల పునర్ వర్గీకరణ చేశారు.ఏపీ ప్రభుత్వం గ్రామ పంచాయతీల పునర్ వర్గీకరణలో కొత్తగా తీసుకొచ్చి రూర్బన్ పంచాయతీలో పట్టణ తరహాలో సదుపాయాలు ఉండాలని.. ఆ దిశగా ప్లాన్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఆ వెంటనే అధికారుల కమిటీ ఓ రిపోర్ట్ తయారు చేసింది.. పంచాయతీల పునర్ వర్గీకరణను ప్రతిపాదించింది. ఇప్పుడు ఆ ప్రతిపాదనలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. మొత్తం మీద ఏపీ సర్కార్ పంచాయతీల పునర్ వర్గీకరించింది.

# హెచ్ ఏఎల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**-- ముఖ్య అతిథిలుగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామ్మోహనరావు, చీఫ్ ఆఫ్ ప్రాజెక్ట్స్ మురళీకృష్ణ, డిజైన్ జనరల్ మేనేజర్ సతీష్ కుమార్**

**-- ఆడిటోరియంలో జ్యోతి ప్రజ్వలనతో చేసిన అతిథులు**




**బాలానగర్ : మార్చి 10 ( పీపుల్స్ న్యూస్)** బాలానగర్ పారిశ్రామిక వాడలో హెచ్ఏఎల్ సంస్థలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గుర్తింపు యూనియన్ అయిన హెచ్ఏఎల్ డబ్ల్యు యూనియన్ ఆధ్వర్యంలో మేనేజ్మెంట్ సహకారంతో వెల్ఫేర్ ఫండ్ సౌజన్యంతో హెచ్ఏఎల్ ఆడిటోరియంల కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో మహిళల పాత్ర, వారి సాధికారతను గుర్తిస్తూ నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి పరిశ్రమ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామ్మోహనరావు, చీఫ్ ఆఫ్ ప్రాజెక్ట్స్ మురళీకృష్ణ, డిజైన్ జనరల్ మేనేజర్ సతీష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళా కార్మికులు, అధికారులు, అప్రెంటిస్ ట్రైనీలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. వారి ప్రతిభకు సభలో ఉన్నవారు హర్షధ్వానాలతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మహిళల పాత్ర సమాజ నిర్మాణంలో ఎంతో కీలకమని అన్నారు. ప్రతి పురుషుడి విజయానికి వెనుక మహిళల ప్రోత్సాహం, త్యాగం ఉంటుందని వారు పేర్కొన్నారు. నేటి సమాజంలో మహిళలు విద్య, ఉద్యోగం, పరిశ్రమలు, సాంకేతిక రంగం వంటి అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఒక తల్లిగా, అక్కగా, చెల్లిగా, భార్యగా కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూ సమాజ అభివృద్ధికి మహిళలు విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో హెచ్ఏఎల్ డీజీఎం హెచ్.ఆర్ సూర్యకాంత్ రౌత్, చీఫ్ మేనేజర్ ప్రహ్లాద్, యూనియన్ అధ్యక్షుడు మరియు కన్వీనర్ కె. వెంకటాద్రి, గౌరవ అధ్యక్షుడు విజయప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, గణేష్, చంద్రరావు నాయక్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రామచందర్ పాల్గొన్నారు. అలాగే మహిళా నాయకులు మంజుల, జాహ్నవి, భారతి, లత, నీలవేణి, భాగ్య, సునీతతో పాటు గ్యానేశ్వర్, బాబీ, నాగార్జున, సుధీర్, వెంకటేష్, వేణుగోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కుమార్, ప్రవీణ్, ప్రేమ్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళల ప్రతిభను, వారి కృషిని సత్కరిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం పాల్గొన్న వారందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## పిఠాపురంలో జనసేన ఆవిర్భావ వేడుకలు రద్దు.




**అమరావతి, మార్చి 10:** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మార్పులు చేపట్టినట్లు పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో జరగాలనుకున్న రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎండల తీవ్రత వల్ల పిఠాపురం ఆవిర్భావ సభను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పవన్ కళ్యాణ్ వివరించారు. ఈసారి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉమ్మడి జిల్లా, నగరం, మండల కేంద్రం, పంచాయతీల్లో ఘనంగా నిర్వహించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.మార్చి 14 జనసైనికులకు, వీర మహిళలకు, పార్టీ నాయకులకు పండగలాంటి రోజని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అన్నారు. పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని జనసైనికులు, వీర మహిళలు, నాయకులు, ఉద్యమ సభ్యత్వం పొందినవారి సమక్షంలో ఎగురవేయాలని సూచించారు. పార్టీ సైద్ధాంతిక బలం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఏ విధంగా ముందుకు వెళుతుందో పార్టీ శ్రేణులకు, ప్రజలకు వివరించాలన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని జనసేన అధినేత పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలు, ఆహార వితరణ, పర్యావరణ సంబంధిత కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ సూచించారు.ఎండల తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని మార్చినట్లు జనసేన అధినేత తెలిపారు. ఈ దఫా జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయిలో పిఠాపురంలో నిర్వహించాలని తొలుత నిర్ణయించామని.. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉంటాయనే రిపోర్టులను పరిగణనలోకి తీసుకుని.. అందుకు అనుగుణంగా వేడుకల నిర్వహణ స్వరూపాన్ని మార్చామని వివరించారు. ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా కాకుండా జిల్లా, సిటీ, మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నామన్నారు. కార్యకర్తల్లో ఉన్న ఉత్సాహాన్ని కొనసాగించేలా ఎక్కడికక్కడ స్థానికంగా వేడుకలను ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

## ఏపీలో మద్యం ధరలు తగ్గించే ఆలోచనలో ప్రభుత్వం.. ఆదాయం పెంచుకోవడానికేనా!



**అమరావతి, మార్చి 10:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రీమియం బ్రాండ్ల మద్యం ధరలు తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో ప్రీమియం లిక్కర్ ధరలు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఎక్కువగా ఉన్నాయనే అభిప్రాయం ఉందట. దీనికి తోడు కొంతకాలంగా రాష్ట్రంలో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ హవా పెరిగిందట. ఉదాహరణకు తెలంగాణలో విదేశీ లిక్కర్ బాటిల్ ధర రూ.22వేలు ఉంటే.. ఏపీలో రూ.25 వేల వరకు అమ్ముతున్నారట.. అలా బ్రాండ్‌ను బట్టి ప్రీమియం లిక్కర్ ధర మారుతోంది. పొరుగు రాష్ట్రాల్లో ప్రీమియం లిక్కర్ ధరలు తక్కువగా ఉండటంతో.. ఏపీలో అమ్మకాలు తగ్గాయట. ప్రీమియం బ్రాండ్ల లిక్కర్ అమ్మకాలు పెరగాలంటే.. ధరలు తగ్గాలనే ప్రతిపాదనలు వచ్చాయట. ఎక్సైజ్ శాఖ అధికారుల ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం.ప్రీమియం లిక్కర్ ధరల తగ్గింపు నిర్ణయాన్ని రాష్ట్ర కేబినెట్‌లో చర్చించి ఆమోదిస్తే ధరలు తగ్గుతాయంటున్నారు. ఏపీ ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇస్తే 20 ప్రీమియం బ్రాండ్ల మద్యం ధరలు తగ్గనున్నాయని చెబుతున్నారు. అప్పుడు రాష్ట్రంలో ఆదాయం పెరుగుతుంది అంటున్నారు. ఒకవేళ ఏపీ ప్రభుత్వ ప్రీమియం లిక్కర్ ధరలు తగ్గిస్తే ఒక్కో బాటిల్‌పై రూ.2వేల నుంచి రూ.3వేల వరకు తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. అయితే ఈ ప్రీమియం లిక్కర్ ధరల తగ్గింపుపై పూర్తిస్థాయిలో క్లారిటీ రావాల్సి ఉంది.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లిక్కర్ పాలసీని పూర్తిగా మార్చేసింది. గత ప్రభుత్వ హయాంలో మద్యం షాపుల్ని ప్రభుత్వం నడిపించగా.. కూటమి ప్రభుత్వం మళ్లీ టెండర్ల విధానాన్ని తీసుకొచ్చింది. దాదాపు 40 బ్రాండ్ల మద్యం ధరల్ని కూడా తగ్గించారు.. అయితే ప్రీమియం బ్రాండ్ల ధరలు మాత్రం తగ్గించకపోవడంతో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ విచ్చలవిడిగా వస్తోందని చెబుతున్నారు. ఈ ప్రభావంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కోల్పోతోంది. అందుకే ప్రీమియం బ్రాండ్ల ధరల్ని తగ్గించాలనే ప్రతిపాదనలు వచ్చాయి. అయితే వైన్ ధరలు కూడా తగ్గించే అవకాశాలు ఉన్నాయంటున్నారు.ఏదైనా రాష్ట్రంలో మద్యం విక్రయించాలంటే ప్రభుత్వానికి ఎక్సైజ్ డ్యూటీతో పాటూ పన్నులు చెల్లించాలి. ఆ పన్నులు చెల్లించకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తే దానిని నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ అంటారు.. ఇది చట్టరీత్యా నేరం. కొన్ని రాష్ట్రాల్లో మద్యం ధరలు తక్కువగా ఉంటాయి.. అందుకే అక్కడ తక్కువ ధరకు మద్యాన్ని కొనుగోలు తీసుకొచ్చి ఎక్కువ ధరకు విక్రయిస్తుంటారు.

# జిన్నారం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం..?


## ప్రభుత్వ స్థలంపై కన్నేసిన అక్రమార్కులు.. బోర్డు మాయం, ఆస్తి మాయం..!









**జిన్నారం : మార్చి 10 (పీపుల్స్ న్యూస్)** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణపై అధికారుల నిర్లక్ష్యం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికారులు పట్టించుకోక పోవడంతో అక్రమార్కులు ప్రభుత్వ భూములపై కన్నేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని సర్వే నంబర్లు 242, 243లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఒక వ్యక్తి తన సొంత స్థలంలా భావించి ప్రైవేట్ వెంచర్ స్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థలాన్ని సమతలపరచడం, వెంచర్ మాదిరిగా అభివృద్ధి పనులు చేపట్టడం వంటి చర్యలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది.ఇటీవల ఈ భూమిని రెవెన్యూ అధికారులు జీహెచ్ఎంసీకి అప్పగించారనే సమాచారం బయటకు వచ్చింది. అయితే ఈ విషయంపై స్పందించిన జీహెచ్ఎంసీ అధికారులు, ఆ స్థలం తమ పరిధిలో లేదని, అది ఇంకా రెవెన్యూ శాఖ ఆధీనంలోనే ఉందని చెబుతున్నారు. దీంతో ఆ స్థలంపై అసలు బాధ్యత ఎవరిది అనే అంశం సందిగ్ధంగా మారింది. ఇదిలా ఉండగా, అక్కడ ఒకప్పుడు ఉన్న ప్రభుత్వ స్థలానికి సంబంధించిన బోర్డు కూడా మాయమైందని స్థానికులు చెబుతున్నారు. బోర్డు కనిపించకపోవడం, అధికారులు స్పందించకపోవడం వల్ల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వ ఆస్తులను రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, వెంటనే స్థలాన్ని పరిశీలించి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పార్క్‌గా అభివృద్ధి చేయాలి: స్థానికుల డిమాండ్**

242, 243లో ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రహరీ నిర్మించి పార్క్‌గా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. కాలనీలో పచ్చదనం పెంపొందించడంతో పాటు ప్రజలకు విశ్రాంతి, వ్యాయామానికి అనువైన వాతావరణం కల్పించేందుకు ఈ స్థలాన్ని పార్క్‌గా మార్చాలని వారు అభిప్రాయపడుతున్నారు.అయితే పార్క్ ఏర్పాటు చేయడానికి అవసరమైన పరిస్థితులు లేకపోతే, ఆ స్థలాన్ని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలని స్థానికులు సూచిస్తున్నారు. ముఖ్యంగా కమ్యూనిటీ హాల్ లేదా అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే కాలనీలోని ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నారు. స్థలం ఖాళీగా ఉండటం వల్ల భవిష్యత్తులో ఆక్రమణలకు గురయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు త్వరితగతిన స్పందించి, స్థలంపై స్పష్టత ఇవ్వడంతో పాటు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## జగన్‌పై మంత్రి పార్థసారథి తీవ్ర విమర్శలు



**అమరావతి, మార్చి 10:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనపై మంత్రి కొలుసు పార్థసారథితీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఖజానాను జగన్ దివాలా తీయించారని.. జగన్ చేసిన అప్పులు రూ.9.70 లక్షల కోట్లకు చేరాయని కాగ్ నివేదికే తేల్చిందని చెప్పారు. ఈ అప్పుల వల్ల ప్రభుత్వానికి ఏటా రూ.71,800 కోట్ల భారం పడుతోందని వివరించారు. జగన్ నిర్వాకంతో బ్యాంకులు అప్పులు ఇవ్వడం మానేశాయని వ్యాఖ్యలు చేశారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర అప్పు రూ.81 వేల కోట్లు అయితే.. రూ.87 వేల కోట్లంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి ఆరోపించారు. 2024 మొదటి మూడు నెలల్లో జగన్ రూ.27,025 కోట్లు అప్పు చేస్తే.. కూటమి ప్రభుత్వం 9 నెలల్లో రూ.53 వేల కోట్లు అప్పు చేసిందని స్పష్టం చేశారు. జగన్ పాలనలో పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు రాష్ట్రం నుంచి పారిపోయారని తెలిపారు. ఇప్పుడు చంద్రబాబు సారథ్యంలో పరిశ్రమలు తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయని చెప్పారు. భారతి సిమెంట్‌కు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా జగన్ పాలన సాగిందని మంత్రి ఆరోపించారు. భారతి సిమెంట్ రేటును రూ.3 పెంచి ప్రజలపై రూ.165 కోట్ల భారం మోపిందని విమర్శించారు. ప్రకటనల ద్వారా సాక్షి మీడియాకు సుమారు రూ.400 కోట్ల లబ్ధి చేకూర్చారని తెలిపారు. సాక్షి, భారతి సిమెంట్స్‌కు మాత్రమే ఆదాయం వచ్చేలా జగన్ కృషి చేశారని ఆరోపించారుకూటమి ప్రభుత్వం ఏడాదిలోనే ప్రభుత్వ ఉద్యోగులకు రూ.20 వేల కోట్లు చెల్లించినట్లు మంత్రి తెలిపారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. 20 నెలల్లో 6.50 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. సొంత పార్టీ సర్పంచ్‌లనే జగన్ తన హయాంలో మోసం చేశారన్నారు. అన్నం పెట్టే రైతన్నకు డబ్బులు చెల్లించకుండా మోసం చేశారని ఆరోపించారు. కూటమి పాలనలో 24 గంటల్లోనే ధాన్యం సొమ్ములను రైతుల ఖాతాల్లో వేస్తున్నామని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.


## వైఎస్ వివేకా హత్య కేసు దర్యాప్తులో కీలక పరిణామం




**హైదరాబాద్, మార్చి 10:** నాంపల్లిలోని సీబీఐ కోర్టులో మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై మంగళవారం విచారణ జరిగింది. విచారణ నివేదిక, గతంలో దర్యాప్తు చేసిన సిట్ నివేదికలతోపాటు ఈ కేసు రికార్డులను నిందితులకు సీబీఐ అప్పగించింది. దాదాపు13 లక్షల ఫైల్స్‌ను ఇండెక్స్ రూపంలో సీబీఐ అందజేసింది. ఫైల్స్ తెరుచుకునే క్రమంలో ఎటువంటి సాంకేతిక సమస్య (టెక్నికల్ ఎర్రర్స్) తలెత్తకుండా చూస్తామని కోర్టుకు సీబీఐ స్పష్టం చేసింది. అలాగే కిరణ్ యాదవ్, అర్జున్‌రెడ్డి విచారణ నివేదికను సైతం కోర్టుకు సీబీఐ సమర్పించింది. ఈ కేసు తదుపరి విచారణను మార్చి 16వ తేదీకి సీబీఐ కోర్టు వాయిదా వేసింది.అసలు ఏం జరిగిందంటే..మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికను తమకు అందజేయాలని నాంపల్లి సీబీఐ ప్రత్యేక కోర్టులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) రిపోర్టు తమకివ్వాలని వారు కోర్టును కోరారు. అలాగే సీబీఐ అందించిన 13 లక్షల ఫైళ్లలో చాలా వరకు తెరుచుకోవడం లేదని నిందితుల తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నిందితుల తరఫు న్యాయవాదుల వాదనను సీబీఐ ఈ సందర్భంగా తోసిపుచ్చింది. కోర్టు అనుమతి ఇస్తే ఈ ఫైళ్లను తెరిచి చూపిస్తామని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ కేసును మంగళవారానికి అంటే.. ఈ రోజుకు కోర్టు వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

# హార్ముజ్ సంక్షోభం నుంచి భారత్ గట్టెక్కగలదా యుద్ధం దీర్ఘకాలం కొనసాగితే పరిస్థితేంటి నిపుణులు ఏం అంటున్నారు

**: అమెరికా – ఇజ్రాయెల్:** అమెరికా – ఇజ్రాయెల్ లతో యుద్ధంలో ఉన్న ఇరాన్ హార్ముజ్ జలసంధిని మూసివేసిన ప్రభావం భారత్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఎల్‌పీజీ వంటగ్యాస్ డెలివరీల వ్యవధిని పెంచేశారు. మార్చి 7 నుంచి ఇప్పటివరకు గృహ వినియోగ సిలిండర్ ధర సగటున రూ.60 పెరిగింది. వాణిజ్య సిలిండర్ ధరను రూ.115 వరకు పెంచారు. యుద్ధం కనుక దీర్ఘకాలంపాటు కొనసాగితే, ఎల్?పీజీ కొరత ఏర్పడే అవకాశం ఉంది. అందుకే కేంద్ర ప్రభుత్వం దేశీయ ఇంధన మార్కెట్?ను కాపాడడానికి మంగళవారం నిత్యావసర వస్తువుల చట్టం (ఈసీ యాక్ట్?)ను అమల్లోకి తెచ్చింది. దేశీయ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఎల్?పీజీ ఉత్పత్తిని పెంచాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాదు అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ లాంటివి జరగకుండా గృహ వినియోగదారులకు 100 శాతం వంట గ్యాస్? సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. వాహనదారులకు సీఎన్‌జీ కూడా నిరంతరం సరఫరా అయ్యేలా చూడాలని స్పష్టం చేసింది. ఇక కమర్షియల్ ఎల్?పీజీ గ్యాస్ సరఫరా విషయంలో ఇప్పటికే ఇబ్బందులు మొదలయ్యాయి. అందుకే హోటల్? అసోషియేషన్లు, రెస్టారెంట్లు తమ వ్యాపారానికి ఎలాంటి ఆటంకం కలగకుండా, గ్యాస్ సరఫరా జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. మరి దీనిపై ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు రేట్లు భారీగా పెరిగాయి. త్వరలోనే పెట్రోలు, డీజిల్ ధరలనూ పెంచుతారని అంటున్నారు. మన దేశం వినియోగించే ముడి చమురు, ఎల్ఎన్‌జీ, ఎల్‌పీజీలలో దాదాపు 85 నుంచి 89 శాతం విదేశాల



నుంచే వస్తోంది. భారత్ ఎక్కువగా మిడిల్ ఈస్ట్ దేశాల నుంచే వీటిని కొనుగోలు చేస్తుంటుంది. ఆ దేశాల నుంచి హార్ముజ్ జలసంధి మీదుగా భారత్‌లోని ఓడరేవులకు ఇంధన వనరులు చేరుతాయి. ఇప్పుడు ఏర్పడిన హార్ముజ్ సంక్షోభం నుంచి భారత్ గట్టెక్కగలదా ఇరాన్, అమెరికా – ఇజ్రాయెల్ వార్ నెలల తరబడి కొనసాగితే భారత్ పరిస్థితేంటి? ఎన్ని నెలలకు సరిపడా ముడి చమురు, ఎల్ఎన్‌జీ, ఎల్‌పీజీ నిల్వలు భారత్ దగ్గరున్నాయి? పశ్చిమాసియా ఉద్రిక్తతల ఎఫెక్ట్ ఇంధన ధరలపై పడుతుందా? అనే అంశాలపై ఇంధన రంగ నిపుణుల విశ్లేషణను ఈ కథనంలో తెలుసుకుందాం.హార్ముజ్ ఎఫెక్ట్ – ఇరాన్ ప్లాన్హార్ముజ్ జలసంధి ఇరాన్ పరిధిలో ఉంది. ఇది పర్షియన్ గల్ఫ్ ప్రాంతాన్ని అరేబియా సముద్రంతో కనెక్ట్ చేస్తుంది. అందుకే ఇది అత్యంత వ్యూహాత్మక సముద్ర మార్గం. సౌదీ అరేబియా, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ), కువైట్ వంటి దేశాలకు చెందిన ముడి చమురు, సహజ వాయువు హార్ముజ్ జలసంధి మీదుగానే ప్రపంచ దేశాలకు సప్లై అవుతుంది. ఇప్పుడు ఈ మార్గం మీదుగా ఆయిల్ ట్యాంకర్లు, నౌకలను ఇరాన్ ఆర్మీ వెళ్లనివ్వడం లేదు. తద్వారా అరబ్ దేశాలకు ఆరో ప్రాణమైన చమురు వ్యాపారాన్ని దెబ్బతీసి, తనపై దాడులు చేస్తున్న అమెరికాపై ఒత్తిడిని పెంచాలని ఇరాన్ భావిస్తోంది. కానీ ఈ పరిణామం ప్రభావం ఇంధన వనరుల కోసం అరబ్ దేశాలపైనే ఆధారపడిన భారత్ లాంటి దేశాలపైనా పడుతోంది. ఈ యుద్ధం ఎక్కువ కాలం కొనసాగదు: ఎంకే సురానా"ప్రస్తుతానికి మిడిల్ ఈస్ట్‌లో పరిస్థితి అస్థిరంగానే ఉంది. కానీ ఇరాన్, అమెరికా – ఇజ్రాయెల్ సైనిక ఉద్రిక్తతలు ఎక్కువ కాలం పాటు కొనసాగే అవకాశాలు లేవు. ఎందుకంటే ప్రపంచం అంతపెద్ద అంతరాయాన్ని ఎక్కువ కాలం పాటు భరించలేదు. చమురు వాణిజ్యం కుదేలు అవుతున్నందున అరబ్ దేశాలు దౌత్యపరమైన మార్గాల్లో ఈ యుద్ధాన్ని ఆపే దిశగా అడుగులు వేయొచ్చు. అయితే ఈ యుద్ధం ఆగ్గ వరకు చమురు సంక్షోభాన్ని ప్రపంచ దేశాలు ఎంత సమర్థంగా ఎదుర్కొంటాయి అనేది కీలకమైన అంశం. పశ్చిమాసియా నుంచి ముడి చమురు సప్లైలో ఏర్పడిన అంతరాయాలు ఇప్పటికే మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి. దీని ఫలితంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. హార్ముజ్ జలసంధి మీదుగా ప్రతిరోజు 20 మిలియన్ టన్నుల చమురు సప్లై జరిగేది. ఇప్పుడది ఆగిపోయింది" అని హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) మాజీ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎంకే సురానా విశ్లేషించారు.

# అర్హులైన ఏ ఒక్క ఓటరునూ తొలగించం: సీఈసీ జ్ఞానేశ్ కుమార్



**కోల్‌కతా:** ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఏ ఒక్క ఓటరును తొలగించేది లేదని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. పశ్చిమబెంగాల్‌లో స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు జరపడానికే ఎన్నికల సంఘం మొదటి ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈసీ ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉంటుందని, ఎలాంటి లోటుపాట్లను సహించేది లేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు, అధికారులతో వరుస సమావేశాల అనంతరం మీడియాతో సీఈసీ మంగళవారంనాడు మాట్లాడారు. పశ్చిమబెంగాల్‌లో 80,000 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వీటిలో 61,000 బూత్‌లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయని సీఈసీ చెప్పారు. ఓటింగ్ ప్రక్రియలో పారదర్శకత, అవకతవకల నిరోధానికి అన్ని పోలింగ్ బూత్‌లలో వెబ్‌కాస్టింగ్ ప్రక్రియ అమలు చేస్తామని తెలిపారు. రాజ్యాంగం ప్రకారమే ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించామని, పూర్తిగా పారదర్శకతంగా జరిగిందని తెలిపారు. ఢిల్లీ వెళ్లిన తర్వాత ఎన్నికల కమిషన్ సమీక్షా సమావేశం జరుపుతుందని చెప్పారు. నల్లజెండాలతో నిరసనలుకాగా, ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించేందుకు వచ్చిన సీఈసీకి మంగళవారంనాడు కూడా నిరసనల సెగ తప్పలేదు. మంగళవారం ఉదయం దక్షిణేశ్వర్ కాళి ఆలయాన్ని సందర్శించేందుకు ఆయన వచ్చినప్పుడు కొందరు నల్లజెండాలతో నిరసన తెలుపుతూ 'గో బ్యాక్' నినాదాలు చేశారు. ఆదివారం రాత్రి సీఈసీ రాక సందర్భంగా నేతాజి సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం బయట కూడా ఇలాంటి నిరసన ప్రదర్శనలు చేటుచేసుకున్నాయి. ఎస్ఐఆర్ ప్రక్రియ అనంతరం విడుదల చేసిన ఓటర్ల తుదిజాబితా నుంచి పక్షపాత ధోరణితో పెద్దఎత్తున పేర్లు తొలగించారని నిరసన ప్రదర్శకులు ఆరోపిస్తున్నారు.

# ఎటుచూసినా హత్యలేనా



**చెన్నై:** ద్రావిడ మోడల్ డీఎంకే పాలనలో రాష్ట్ర ంలో ఎటు చూసినా హత్యలు జరుగు తున్నాయని, ఈ ఐదేళ్లలో ప్రజలకు రక్షణ పోయిందని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి పళనిస్వామి (ఈపీఎస్) ధ్వజమెత్తారు. కృష్ణగిరి జిల్లా ఊత్తంగరై సమీపంలో ఓ వృద్ధుడి దారుణ హత్య, ఆయన భార్యపై అత్యాచారానికి పాల్పడిన ఘటన, చెన్నై త్రిశూలం ప్రాంతంలో ఓ గుడిసెలో చొరపడిన దుండగులు ఓ వ్యక్తిని హత్య చేసి పరారైయ్యారు. ఈ విధంగా వరుస హత్యలు జరిగినట్లు సమాజిక మాధ్యమాలు కోడైకూస్తున్న నేపథ్యంలో, ఈపీఎస్ డీఎంకే ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. 'మక్కలై కాప్పోం–తమిళగత్తై మీడ్పోం' అనే నినాదంతో ఈపీఎస్ ప్రారంభించిన ప్రచారయాత్ర ఆదివారం రాత్రి భవానీ నియోజకవర్గం చేరుకుంది. ఈ సందర్భంగా ఈపీఎస్ మాట్లాడుతూ, స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ప్రభుత్వంలో శాంతి భద్రతలు అదోపాతాళానికి చేరుకున్నాయని, ఎప్పుడేం జరుగుతుందోనన్న భయంతో ప్రజలు బ్రతుకుతున్నారని ఆరోపించారు. ఈఐదేళ్లలో ఒక్కసారైనా శాంతిభద్రతలగురించి స్టాలిన్ పెదవి విప్పలేదన్నారు. తెన్‌కాశిరైతు హత్యలో ఏకపక్షంగా పోలీసులు వ్యవహరించినట్లు బాధిత కుటుం బం రోడ్డెక్కి నిరసన తెలిపిందని, అయినా ఆ కుటుంబానికి న్యాయం జరగలేదన్నారు. నేరాలకు,ఘోరాలకు అడ్డాగా రాష్ట్రం మారిందని, ప్రజా వ్యతిరేక డీఎంకేకు కౌండౌన్ ప్రారంభమైందని ఈపీఎస్ పేర్కొన్నారు

# గ్యాస్ కొరత వేళ ఎస్మా ప్రయోగించిన కేంద్రం- సరఫరాకు అంతరాయం కలగకుండా కీలక నిర్ణయం


**న్యూ ఢిల్లీ :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో, దేశంలో సహజ వాయు వు సరఫరాకు ఆటంకం కలగకుండా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఎసెన్షియల్ సర్వీసెస్ మెయి ంటెనెన్స్ యాక్ట్–ఎస్మాను అమలులోకి తెచ్చింది. పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు కృత్రిమ కొరత సృష్టించకుండా ఈ నిర్ణయం తీసుకుంది. వీటి సరఫరాకు అంతరాయం కలగకుండా, పంపిణీ సమానంగా జరిగేలా తాజాగా పెట్రోలియం శాఖ ఎస్మా ప్రయోగిం చింది. గృహాలకు చేసే గ్యాస్ సరఫరా, వాహనాలకు జీ+ సరఫరాను 100శాతం పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. సహజ వాయువు గ్రిడ్ ద్వారా అనుసంధానించిన తేయాకు పరిశ్ర మలు, తయారీ, పారిశ్రామిక వినియోగదారులకు గత 6 నెలల సగటు సరఫరాలో 80శాతం అందేలా చూసుకోవాలని ఇందులో పేర్కొన్నారు. అటు పారిశ్రామిక, వాణిజ్య సహజ వాయువు వినియోగదారులకు గత 6 నెలల సరఫరాలో 80శాతం, ఎరు వుల కర్మాగారాలకు గత 6 నెలల సగటు సరఫరాలో 70శాతం అందించాలని సూచించారు. ఉత్పత్తి, దిగుమతులు, నిల్వలు, కేటాయింపు, సరఫరా, వినియోగానికి సంబంధించిన సమాచా రాన్ని కేంద్ర ప్రభుత్వానికి అందించాలని ప్రతీ ఉత్పత్తిదారుడు, దిగుమతిదారుడు, రవాణాదారుడు, పంపిణీదారులను ఆదేశి ంచింది. ప్రస్తుతం అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక పరిస్థి తులు భారత్‌పై ప్రభావం చూపకుండా ప్రభుత్వం ఎస్మా ద్వారా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోంది. భారత్‌లో సుమారు 33.8 కోట్ల మంది ఎూ+ వినియోగదారులు ఉన్నారు. యుద్ధం కారణం గా అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరిగినా లేదా సరఫరా తగ్గినా, దేశీయంగా ఇబ్బందులు రాకూడదని ప్రభుత్వం భావిస్తోంది. ఎస్మా వల్ల గ్యాస్ సిలిండర్ల డెలివరీలో లేదా పెట్రోల్ బం కుల్లో



ఇంధన లభ్యతలో ఎటువంటి జాప్యం ఉండదు. సరఫరా గొలుసు సజావుగా సాగడం వల్ల ధరలు అకస్మాత్తుగా పెరగ కుండా అడ్డుకోవచ్చు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య యుద్ధం కారణంగా తలెత్తే అనిశ్చితిని ఎదుర్కోవడానికి ఒక రక్షణ కవచం వంటిదని నిపుణులు చెబుతున్నారు. ఎంటీ ఎస్మా1968లో ఈ ఎస్మా చట్టాన్ని రూపొందించారు. ప్రజల దైనందిన జీవితానికి అవసరమైన అత్యవసర సేవల్లో ఎటువంటి అంతరాయం కలగకుండా చూడటం ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. పౌరులకు అందుబాటు ధరల్లో నిత్యావసర సరకులు లభించేలా చూడటం, కృత్రిమ కొరతను నిరోధించడం, బ్లాక్ మార్కెటింగ్, నిల్వలను నియంత్రించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చింది. ముఖ్యంగా ఆహార భద్రతను కాపాడేందుకు, రిటైల్ ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచేందుకు ఈ చట్టం ఎంతగానో సాయపడుతుంది. ఈ చట్టంలోని సెక్షన్–3 కింద నిత్యావసరాల ఉత్పత్తి, సరఫరా, పంపిణీని నియంత్రించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. మార్కెట్ స్థిరత్వాన్ని కాపాడే దిశగా నిల్వల పరిమితిపై ఆంక్షలు విధించడంతో పాటు ధరలను నిర్ణయిస్తుంది. సెక్షన్–3 కింద తనకు లభించిన అధికారాలను కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులకు అప్పగించేందుకు చట్టంలోని సెక్షన్–5 అనుమతిస్తుంది. అయితే, ఈ చట్టం అమలులో ఉన్నప్పుడు సంబంధిత రంగాల కార్మికులు సమ్మెలు చేయడానికి వీలుండదు. సేవలకు విఘాతం కలిగించే వారిని వారెంట్ లేకుండానే అరెస్ట్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. రవాణా, ఆరోగ్యం, విద్యుత్, ఇంధన సరఫరా వంటివి ఎస్మాలో ప్రాథమికంగా ఉంటాయి.కాగా, ఇప్పటికే దేశవ్యాప్తంగా వంట గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించడానికి కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం, బ్లాక్ మార్కెటింగ్‌కు తరలించడం వంటి వాటికి చెక్ పెట్టేందుకు రెండు గ్యాస్ సిలిండర్ల బుకింగ్ మధ్య ఉండాల్సిన కనీస గడువును 21 రోజుల నుంచి 25 రోజులకు కేంద్రం పెంచింది. గతంలో 55 రోజులకు ఒకసారి సిలిండర్ బుక్ చేసుకునే వినియోగదారులు కూడా ఇప్పుడు కేవలం 15 రోజులకే ముందస్తుగా బుక్ చేసుకుంటున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రజల్లో నెలకొన్న ఈ ఆందోళన వల్లే తాజా నిబంధనలు తీసుకురావాల్సి వచ్చిందని తెలిపారు. దేశంలో గ్యాస్ కొరత రాకుండా ఉండేందుకు, ఎల్పీజీ ఉత్పత్తిని తక్షణమే పెంచాలని చమురు శుద్ధి కర్మాగారాలను ప్రభుత్వం ఆదేశించింది. వాణిజ్య అవసరాల కంటే, గృహ ఎల్పీజీ కనెక్షన్లకే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని చమురు సంస్థలకు ప్రభుత్వం స్పష్టం చేసింది. దిగుమతి చేసుకున్న గ్యాస్‌ను ఆసుపత్రులు, విద్యాసంస్థల వంటి అత్యవసర విభాగాలకు ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేయనున్నారు. కృత్రిమ కొరత సృష్టించకుండా తాజాగా నిత్యావసర సరకుల చట్టాన్ని కేంద్రం ప్రయోగించింది.

# స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం.. లోక్‌సభలో చర్చ..

**న్యూ ఢిల్లీ :** లోక్‌సభ లో స్పీకర్ ఓం బిం పై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ జరుగుతోంది. మంగళవారం కాంగ్రెస్ ఎంపీ ) మహమ్మద్ జావెద్ ఈ తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టారు. అనంతరం తీర్మానంపై చర్చ మొదలైంది. ఇందు కోసం 10 గంటల సమయం కేటాయిం చారు. చర్చ తర్వాత తీర్మానంపై ఓటింగ్ నిర్వహించను న్నారు.కాగా ఈ తీర్మానంపై చర్చ సందర్భంగా సభను నడిపేందుకు ప్రత్యేక సభాపతిని నియమించాలని విపక్షాలు కోరాయి. అందుకు అంగీకరించిన కేంద్రం.. సీనియర్ ఎంపీ, ఛైర్‌పర్సన్స్ ప్యానెల్ సభ్యుడు జగదాంబికా పాల్‌ను స్పెషల్ స్పీకర్‌గా నియమించింది. ఆయన నేతృత్వంలో అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో చర్చ కొనసాగుతున్నది.రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాట్లాడేందుకు విపక్ష నేత రాహుల్‌గాంధీకి అవకాశం ఇవ్వకపోవడం, ఎనిమిది మంది



సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబెపై చర్యలు చేపట్టకపోవడం లాంటి కారణాలతో విపక్షాలు ఈ అవిశ్వాస తీర్మానాన్ని తీసుకొచ్చాయి.ఇందుకోసం 118 మంది ఎంపీల సంతకాలు సేకరించినట్లు తెలుస్తోంది. చర్చ అనంతరం అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహిస్తారు. ఈ తీర్మానం ఆమోదం పొందాలంటే సాధారణ మెజారిటీ అయిన 272 ఓట్లు కావాలి. ప్రస్తుతం లోక్‌సభలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏకు 293 ఓట్ల సంఖ్యాబలం ఉంది. ప్రతిపక్షాలకు 238 మంది ఎంపీలు ఉన్నారు. దాంతో విపక్షాలు తీర్మానం నెగ్గే అవకాశాలు దాదాపు కనిపించడంలేదు.

# లోక్‌సభలో స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానంపై చర్చ



**న్యూ ఢిల్లీ :** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ వాడివేడీగా మొదలైంది. కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ ఈ తీర్మానాన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం స్పీకర్ స్థానంలో ఉండి సభను నడిపిస్తున్న బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్, ఈ తీర్మానంపై చర్చకు 10 గంటల సమయాన్ని కేటాయించారు. ఎంపీలందరూ కేవలం తీర్మానంలో పేర్కొన్న అంశాలకే పరిమితమై మాట్లాడాలని, ఇతర విషయాలను చర్చలోకి తీసుకురావద్దని ఆయన కోరారు. సుమారు 118 మంది ప్రతిపక్ష ఎంపీలు సంతకం చేసిన ఈ తీర్మానంలో స్పీకర్‌పై ప్రధానంగా పలు ఆరోపణలు ఉన్నాయి. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు తమ నేతలకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ప్రతిపక్ష నేతలు ఆరోపించారు.ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతున్నప్పుడు, స్పీకర్ ఓం బిర్లా తరచూ అంతరాయం కలిగించే వారని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ ఆరోపించారు. సరైన కారణంలేకుండా 8 మంది విపక్ష సభ్యులను స్పీకర్ ఓం బిర్లా సస్పెండ్ చేశారని పేర్కొన్నారు. ప్రధానిపై కాంగ్రెస్ ఎంపీలు దాడి చేసే అవకాశం ఉందని స్పీకర్ తప్పుడు ఆరోపణలు చేశారని గౌరవ్ గోగోయ్ సభలో చెప్పారు. అవిశ్వాస తీర్మానం నెగ్గాలంటే 278 మంది సభ్యుల మద్దతు అవసరం ఉంటుంది. ప్రస్తుతం లోక్‌సభలో ఎన్డీఏకు 293 మంది సభ్యుల మద్దతు ఉంది. ఇండి కూటమికి 234 మంది సభ్యులున్నారు.


# బంగాల్‌లో అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరునూ తొలగించం: సీఈసీ జ్ఞానేశ్ కుమార్

**బంగాల్ :** బంగాల్‌లో రాబోయే అసెంబ్లీ ఎన్నికలను హింస, బెదిరింపులకు తావు లేకుండా జరపడమే ఎన్నికల సంఘం బాధ్యత అని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అన్నారు. బంగాల్‌లో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో చీఫ్? ఎలక్షన్? కమిషనర్ బృందం బంగాల్‌లో పర్యటించింది. రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికలపై రెండు రోజుల సమీక్షల అనంతరం విలేకరుల సమావేశంలో జ్ఞానేశ్ కుమార్ మాట్లాడారు.ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం బంగాల్‌లో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు పేరును ఓటరు జాబితా నుంచి తొలగించబోమని జ్ఞానేశ్ కుమార్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా, బెదిరింపులకు తావు లేకుండా జరపడమే ఎన్నికల సంఘం ఉద్దేశమని ప్రధాన ఎన్నికల కమిషనర్ తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. రాజ్యాంగంలో ఉన్న నిబంధనల ప్రకారమే అన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం, ఓటర్ల జాబితాలో తప్పు లేకుండా చూడటమే ప్రత్యేక సమగ్ర సవరణ లక్ష్యమని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ప్రభుత్వ అధికారులు ఎన్నికల సంఘం నియమాలకు అనుగుణంగా పని చేయాలని చెప్పారు. బంగాల్?లో ఓటింగ్? శాతం ఎక్కువగా ఉందని, బంగాల్ ప్రజలు రాజ్యాంగాన్ని చాలా గౌరవిస్తారని పేర్కొన్నారు. ఈ




ఎన్నికలు బంగాల్ ప్రజలకు గర్వకారణమన్నారు. అధికారులు భయానికి, పక్షపాతానికి తావు లేకుండా పని చేయాలని సూచించారు.రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా:టీఎంసీ, బీజేపీ మధ్య రాజకీయ వేడి రాజేసిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) గురించి మాట్లాడుతూ రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారతదేశమంతటా రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఎస్ఐఆర్ నిర్వహిస్తున్నారన్నారు. న్యాయపరమైన ఆదేశాల ప్రకారం కచ్చితంగా ప్రాసెస్ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఫిబ్రవరి 28న చేసిన ఎస్ఐఆర్ ప్రకారం ఓటర్ల జాబితా ప్రచురించిన తర్వాత, ఎన్నికల సంఘం తన వెబ్‌సైట్‌లో ఓటర్ల జాబితాను సకాలంలో అప్లోడ్ చేస్తుందని ఆయన అన్నారు. దాదాపు 64 లక్షల మంది ఓటర్లను ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా నుంచి తొలగించిందని, మరో 60 లక్షల మందిని పరిశీలనలో ఉంచిందని అధికార పార్టీ టీఎంసీ చేసిన ఆరోపణలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వివరణ ఇచ్చారు. ఇలా చేస్తే ఎన్నికల కమిషన్ సహించదుబంగాల్? అసెంబ్లీ ఎన్నికలు ఎన్ని దశల్లో జరగాలనేది రాష్ట్ర అధికార యంత్రాంగం చేపట్టే శాంతిభద్రతలపై ఆధారపడి ఉంటుందన్నారు. రాజకీయ నాయకులు ఓటర్లను, ఎన్నికల అధికారులను బెదిరించడం, హింసను ప్రేరేపించండం లాంటి వాటిని చేస్తే ఎన్నికల కమిషన్ సహించదని ఆయన హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియలో, ఎటువంటి అలసత్వాన్ని సహించబోమన్నారు. బంగాల్‌లో దాదాపు 80,000 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో దాదాపు 61,000 గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయని సీఈసీ తెలిపారు. ఓటింగ్ ప్రక్రియలో పారదర్శకతను పెంచడానికి రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ బూత్‌లలో 100 శాతం వెబ్‌కాస్టింగ్ ఉంటుందని ఆయన చెప్పారు. గత ఏడాది నవంబర్‌లో సవరణ ప్రారంభమైనప్పటి నుంచి దాదాపు 63.66 లక్షల పేర్లు, అంటే దాదాపు 8.3 శాతం ఓటర్ల పేర్లు తొలగించారు, దీంతో ఓటర్ల సంఖ్య దాదాపు 7.66 కోట్ల నుంచి 7.04 కోట్లకు తగ్గింది.

# రెండు లిఫ్టులకు రూ.3.55కోట్లా!



**చెన్నై:** తంజావూరు జిల్లా స్వామిమలైలో స్వామినాథస్వామి ఆలయంలో కొత్తగా రెండు లిఫ్టులు ఏర్పాటు చేసేందుకు రూ.3.55కోట్లు అవసరమా? అని తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు అన్నామలై ప్రశ్నించారు. స్వామినాథ ఆలయంలో భక్తుల సౌకర్యార్థం రెండు లిఫ్టులు ఏర్పాటు చేసేందుకు హిందూ దేవాదాయశాఖ నిర్ణయించింది. రెండేళ్లుగా కొనసాగుతున్న ఈ పథకానికి భక్తులు కానుకగా చెల్లించిన నిధుల నుండి రూ.3.55 కోట్లు ఖర్చుపెట్టినట్లు దేవాదాయశాఖ మంత్రి పీకే శేఖర్‌బాబు తెలిపారు. ఈ నేపథ్యంలో, అన్నామలై రెండు లిఫ్టుల నిర్మాణానికి రూ.3.55కోట్లు అవసరమా? అని ప్రభుత్వాన్ని నిలదీస్తూ తన ఎక్స్‌పేజీలో సోమవారం పోస్టు చేశారు. సుమారు 60 అడుగుల ఎత్తులో వున్న ఆలయానికి, తలా 20 మంది ప్రయాణం చేసేందుకు లిఫ్టులు పొందుపరిచేందుకు కేటయించిన నిధుల్లో అవినీతి జరిగిందని ఆరోపించారు.

# న్యాయవ్యవస్థ అవినీతి పాఠ్యాంశం తొలగించాం

**పుస్తకాన్ని అందుబాటులో లేకుండా చేశాం**

**సుప్రీం కోర్టుకు ఎన్‌సిఇఆర్‌టి బహిరంగ క్షమాపణలు**



**న్యూఢిల్లీ,మార్చి10:** 8వ తరగతి సోషల్ పాఠ్యపుస్తకంలో వివాదాస్పద అధ్యాయంపై 'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఎన్‌సిఇఆర్‌టి మంగళవారం సుప్రీంకోర్టుకి బహిరంగ క్షమాపణలు తెలిపింది. న్యాయవ్యవస్థలో 'అవినీతి'గురించి పాఠ్యపుస్తకంలో ప్రస్తావించడంపై సుప్రీంకోర్టు రెండు వారాల క్రితం ఎన్‌సిఇఆర్‌టిని మందలించిన సంగతి తెలిసిందే. ఈ అధ్యాయంపై సుమోటోగా కేసు నమోదు చేసిన సుప్రీంకోర్టు.. పాఠ్యపుస్తకాన్ని ఉపసంహరించుకోవాలని ఆదేశించింది. దీంతో ఎన్‌సిఇఆర్‌టి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఎన్‌సిఇఆర్‌టి డైరెక్టర్ , సభ్యులు పుస్తకంలో ప్రకటించిన అధ్యాయానికి బేషరతుగా, తగిన అర్హతతో కూడిన క్షమాపణలు చెబుతున్నాం. మొత్తం పుస్తకం ఉపసంహరించబడింది. అందుబాటులో లేదని పేర్కొంది. ఈ కారణంగా కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం. సభ్యుల అవగాహనకు అభినందిస్తున్నాం అని పేర్కొంది. విద్యా సమాచారంలో ఖచ్చితత్వం, సున్నితత్వం మరియు బాధ్యతతో కూడిన అత్యున్నత ప్రమాణాలను నిర్వహించడానికి ఎన్‌సిఇఆర్‌టి కట్టుబడి ఉందని పేర్కొంది. వివరాల్లోకి వెళితే.. జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకంలో 'న్యాయవ్యవస్థలో అవినీతి'ని పాఠ్యాంశంగా చేర్చటం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఆ పుస్తకంపై దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు బ్లాంకెట్ బ్యాన్ విధించిన రెండు వారాల తర్వాత ఈ వివాదంపై ఎన్‌సీఈఆర్‌టీ స్పందించింది. సోమవారం బహిరంగ క్షమాపణలు చెప్పింది. పుస్తకం మొత్తాన్ని ఉపసంహరించుకున్నామని వెల్లడించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం ఆ పుస్తకాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవడం జరిగింది. అది ఇప్పుడు అందుబాటులో లేదు' అని స్పష్టం చేసింది. పాఠ్యాంశంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆ పాఠ్యాంశాన్ని న్యాయ వ్యవస్థపై ప్రణాళికాబద్ధమైన, లోతైన దాడిగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అభివర్ణించారు. న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ఈ భూమ్మీద ఎవరినీ అనుమతించ నని తేల్చి చెప్పారు. బుక్‌పై నిషేధం విధించారు. అన్ని కాపీలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాదు.. ఆన్‌లైన్ ద్వారా పుస్తకం మొత్తం లేదా దాని భాగాలను షేర్ చేయటంపై కూడా చీఫ్ జస్టిస్ నిషేధం విధించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి, ఎన్‌సీఈఆర్‌టీ ఛైర్మన్‌కు నోటీసులు జారీ చేశారు.

---

## ఇరాన్ యుద్ధ ప్రభావంతో

# ధరల మోత

- గ్యాస్ ధరలు పెరగడంతో పెట్రో ధరలపై ఆందోళన
- ఇప్పటికిప్పుడు ప్రమాదం లేదని వెల్లడించిన కేంద్రం



**న్యూఢిల్లీ,మార్చి10:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మనదేశ నిత్యావసరాలపై తీవ్ర ప్రభావం చూపించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా పెట్రోల్, గ్యాస్, ఎరువుల దిగుమతులకు ఆటంకం ఏర్పడడంతో, అతి త్వరలోనే వీటి నిల్వలు నిండుకుంటాయని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సంర్భంలో గ్యాస్ ధరలు పెరిగాయి. అలాగే పెట్రో ధరలు పెరుగాయని అంటున్నారు. వీటి ప్రభావంతో నిత్యాసవరాలు కూడా పెరగక తప్పేలా లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం స్పందించింది. ముఖ్యంగా పెట్రోల్ ధరలు పెరుగుతాయనే వార్తలను ఖండించింది. కొంతపాలం పాటు నష్టాలను చమురు కంపెనీలు భరిస్తాయని వెల్లడించింది. రాబోయే 6 నుంచి 8 వారాల వరకు ముడి చమురు, శుద్ధి చేసిన పెట్రోల్ నిల్వలు ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. అలాగే ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు కూడా ప్రస్తుతానికి సరిపోతాయని పేర్కొంది. అయితే గ్యాస్ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 25 రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇంతకు ముందు ఈ వ్యవధి 21 రోజులు ఉండేది. మనదేశంలో సగటున ఒక కుటుంబం ఏడాదికి 7 నుంచి 8 సిలిండర్లను మాత్రమే వినియోగిస్తున్నట్టు కేంద్రం పేర్కొంది. లాగే రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సరిపడా ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వెల్లడించింది (ఈ।సబిత్తి÷తిళి।స ÷ఔసతిఇ।బ ఎనిటతిజీ). అయితే ప్రస్తుత భౌగోళిక ఉద్రిక్తతలు, గ్యాస్ సరఫరాలో కోత యూరియా ఉత్పత్తులపై ప్రభావం చూపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం 177.31 లక్షల టన్నుల ఎరువులు నిల్వలున్నట్టు తెలిపింది. వాటిల్లో 59.30 లక్షల టన్నుల యూరియా, 25.13 లక్షల టన్నుల డీఏపీ, 55.87 లక్షల టన్నుల ఎన్‌పీకేఎస్ నిల్వలున్నాయని పేర్కొంది.



---

## హామీ మేరకు అంగన్‌వాడీలను ఆదుకోవాలి

**జీతాలు పెంచి వెంటనే అమలు చేయాలి**

**అంగన్‌వాడీ ప్రతినిధుల డిమాండ్**



**విజయవాడ,మార్చి10:** ఇటీవల అంగన్‌వాడీ ఉద్యోగులు మరోమారు కదం తొక్కారు. వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అయితే వారి సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రకటించారు. నిజానికి వేతనాలు పెంచుతామని, వారి సమస్యలు పరిష్కరిస్తామని ప్రతిపక్షంలో ఉండగా టిడిపి హామీలు గుప్పించింది. కానీ కూటమి అధికారంలోకి వచ్చాక నిర్బంధం విధించడం దారుణం. శాంతియుతంగా మహా ధర్నా నిర్వహించి, శిబిరంలోనే నిద్రిస్తున్న వెయ్యిమందికిపైగా మహిళల పట్ల అమానుషంగా వ్యవహరించింది. పిన్నులతో గుచ్చడం, తాళ్లు వేసి, ముసుగుగుడ్డ కప్పి బలవంతంగా వ్యానుల్లో కుక్కడం, బ్యాగులు, సెల్‌ఫోన్లు సైతం తీసుకోనీయకపోవడం, అరెస్టు చేసి వంద కిలోమీటర్లకు పైగా దూరంలోని ప్రాంతాలకు తరలించడం చూశాం. దీనిపై సిఎం చంద్రబాబు ఎక్కడా కనీసం విచారం ప్రకటించలేదు. అంగన్‌వాడీ ఉద్యోగుల నియామకంలో కాంట్రాక్టర్లు, ఏజెంట్లు వంటి మధ్యవర్తులెవరూ ఉండరు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రెగ్యులర్ ఉద్యోగుల్లో చిట్టచివర ఉన్న వారికి చెల్లించే కనీస వేతనం, డిఎ, ఇతర అలవెన్సులు కలిపి రూ.26 వేలు ఇవ్వాలి. కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ, పెన్షన్ అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత. ఇవేవీ వారికి అమలు చేయడం లేదు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే వేతనం కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని నాటి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మాటమార్చి, అంగన్‌వాడీ ఉద్యమంపై ఎస్మా ప్రయోగించి అప్రతిష్ట పాలైంది. 42 రోజుల సమ్మె అనంతరం సమస్యలపై ఒప్పందం చేసుకుంది. నాటి ఉద్యమానికి మద్దతు ప్రకటించి, మెరుగైన వేతనాలిస్తామని ఊరూవాడా శిబిరాల్లో ప్రకటించిన టిడిపి కూటమి నేతలు ఇప్పటికైనా మాట నిలబెట్టుకోవాలి. చట్టసభా వేదికగా మంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నారు. 2024 జూన్ నుంచి వేతనం పెంచుతామని గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని సైతం కూటమి ప్రభుత్వం అమలు చేయలేదు. తెలంగాణలో రూ.2,150 అధిక వేతనం ఇస్తున్నారు. మరో రూ.5 వేలు పెంచుతామని ఆ రాష్ట్ర మంత్రి ప్రకటించారు. చాలా రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు. ఏడేళ్లుగా వేతనాలు పెరగకపోవడం, ధరలు విపరీతంగా పెరగడంతో జీవనం దుర్భరంగా మారడం, అధికారంలోకి వచ్చి 22 నెలలైన తరువాత కూడా సర్కారులో చలనం లేకపోవడం వల్లే మహాధర్నాకు దిగామని అంగన్‌వాడీలు అన్నారు. పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించడం, చిన్నారులకు ప్రీప్రైమరీ విద్యను అందించడం, ప్రభుత్వ పథకాలన్నీ క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న అంగన్‌వాడీలను నిర్లక్ష్యం చేయడం తగదు. ఉమ్మడి ఎపిలో గుర్రాలతో తొక్కించి అప్రతిష్టను మూటగట్టుకున్న గత అనుభవాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం మరచిపోరాదు. కార్మికులను, కష్టజీవులను అణచివేయాలని చూస్తే ఉద్యమాలు ఎగసిపడతాయన్నది గుర్తించాలని అంగన్‌వాడీ ప్రతినిధులు అన్నారు.

---

## యువ క్రికెటర్లకు ప్రేరణ



తొలిసారిగా కపిల్ దేవ్ సారథ్యంలోని క్రికెట్ టీమ్ ప్రపంచ కప్ గెలిచిన 1983 నుంచి ఇప్పటి వరకు అనేక మార్పులు వచ్చాయి. క్రికెట్‌లో రూల్స్ మారాయి. అనేక నిబంధనలు వచ్చి పడ్డాయి. ట్వంటీ ట్వంటీ వచ్చింది. కొత్తగా ఐపిఎల్ మ్యాచ్‌లు వచ్చాయి. ఇవన్నీ కూడా యువ క్రెటర్లను ఆకర్షిస్తున్నాయి. ఇలా ఎన్ని మార్పులు వస్తున్నా..భారత్ క్రికెట్ వన్నె తగ్గకుండా పోరాడుతున్న స్ఫూర్తి అభినందనీయం. అంతేకాదు.. భారత్ క్రికెట్‌లో కొత్త నీరు నిరంతరంగా ప్రవహిస్తూనే ఉంది. సచిన్ టెండూల్కర్, గంగూలీ, యువరాజ్ సింగ్, జడేజా, వీరేంద్ర సెహ్వాగ్ ఇలా ఎందరో క్రికెటర్లు మన టీమ్ పనితనాన్ని మెరుగు పర్చారు. ధోనీ, విరట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి వారు క్రికెట్ స్వరూపాన్నే మార్చేశారు. ఇక మొన్న జరిగిన టీ ట్వంటీ వరల్డ్ కప్ పోటీల్లో భారత్ మరోమారు సత్తా చాటింది. ఇందులో గమనించాల్సిన విషయం ఏమంటే సంజూ శంసన్ విశ్వరూపం. అతడి ఆటతీరు చూడగానే సమయానుకూలంగా ధోనీలా, విరాట్‌లా, రోహిత్ శర్మలా విజృంభించగల నైపుణ్యం కనిపించింది. అన్నింటికి మించి అతను చేసిన ఓ చిన్న పని భారత ఔన్నత్యాన్ని, క్రికెట్ గొప్పతనాన్ని చాటింది. ఇంగ్లడ్తో జరిగిన సెమీస్‌లో సెంచరీ మిస్ అయిన సంజూ శాంసన్ మ్యాన్ ఆఫ్‌ది మ్యా,÷-÷-గా ఎన్నికయ్యాడు. కానీ భారత్ విసిరిన 250 పైన పరుగుల ఛాలెంజ్‌లో ఇంగ్లడ్ యువ కిశోరం బెథెల్ అద్భుతంగా రాణించాడు. ఒంటరి పోరుతో సెంచరీతో భారత్‌కు వణుకు పుట్టించాడు. అతను ఔట్ కాకుండా ఉంటే...భారత్ వెనుదిరుగేదే. సంజూ శాంసన్ తనకు దక్కిన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును బెథెల్‌కు అందించారు. అతనే నిజమైన హీరో అని పొగిడారు. సంజూ చేసిన ఈ ఒక్క పనితో భారత్ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటింది. అయితే అదే సంజూను మనం గుర్తించి, జట్టులోకి తీసుకోవడం లో రాజకీయాలు ఆడామని ఒప్పుకోవాల్సిందే. ప్రతిభకు ఏదీ అడ్డం కాదని, క్రీడల్లో రాజకీయాలు ఉండరాదని మనం గుర్తించాలి. అందులే ఇలాంటి వారందరినీ స్ఫూర్తిగా యువతలో కొత్త ఆశలు చిగురింప చేశారు. క్రికెట్‌లోచోటు దక్కేది 11 మందికే అని తెలిసినా భారత యువరక్తం ఇప్పుడు లక్షల్లో శిక్షణ తీసుకుంటున్నారు. తామూ క్రికెటర్లుగా ఎదగాలనుకుంటున్నారు. ఇలాంటి వారు జాతీయ జట్టులో చోటు దక్కించుకోకున్నా, క్రికెట్‌ను నిలబడెతున్నారని తెలుసుకోవాలి. అందుకే ఇప్పుడు ఎక్కడ చూసినా క్రికెట్ కోచింగ్ సెటర్లు వెలిశాయి. ప్రతి ఇంట్లో ఒకరు క్రికెట్ బ్యాట్ పట్టుకుని మైదానంలోకి పరుగెడుతున్నాడు. ఇది ఓ రకంగా ప్రేరణ. యువతకు స్ఫూర్తి. అటు విమెన్ క్రికెట్ అయినా, ఇటు మెన్ క్రికెట్ అయినా ప్రతి ఒక్కరూ శిక్షణకు దిగుతున్నారు. మొత్తంగా టీమిండియా వరుసగా రెండోసారి, మొత్తంగా మూడో పర్యాయం టీ20 ప్రపంచకప్‌లో చాంపియన్‌గా నిలిచింది. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ వంటి యోధులు ఇప్పుడున్న జట్టుకు వెన్నముకగా నిలిచారు. జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను ముందుండి నడిపించాడు. అవసరమనుకున్న ప్రతిసారీ వికెట్ పడగొట్టి ప్రస్తుత తరంలో ప్రపంచ అత్యుత్తమ బౌలర్‌గా తనపేరును సార్థకం చేసుకున్నాడు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ ఆల్‌రౌండ్ మెరుపులతో టీమిండియా ఆధిపత్యానికి ఎదురులేక పోయింది. జట్టులోని ఆటగాళ్లంతా కలిసికట్టుగా కదంతొక్కి ప్రపంచకప్ సంగ్రామంలో భారత్ మరోమారు విశ్వవిజేతగా ఆవిర్భవించడంలో విశేషంగా దోహదపడ్డారు. సమర్థ నాయకుడిగా ముందుండి నడిపించిన సూర్యకుమార్ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ విజయంతో భారత్‌కు ఐసీసీ ట్రోఫీలు అందించిన దిగ్గజాలు కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ సరసన నిలిచాడు. ప్రపంచ క్రికెట్‌లో ఆధిపత్యాన్ని చాటుకుంటున్న భారత జట్టు సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. కపిల్ డెవిల్స్, ధోనీ సేన, రోహిత్ బృందం అద్భుత విజయాలను మరిపిస్తూ.. మరో విశ్వకప్పును ఒడిసి పట్టుకుంది.

బుధవారం,
మార్చి 11, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# మహిళను హత్య చేసిన గుర్తు తెలియని వ్యక్తులు..




**మెదక్ జిల్లా పాపన్నపేట్, మార్చ్ 10,:** ఓ మహిళను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసిన సంఘటన ఏడుపాయల వద్ద మంగళవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...కొడుపాక గ్రామానికి చెందిన బ్యాగరి సులోచన(35) కొన్నేళ్ల క్రితం భర్త మృతి చెందడంతో అప్పటి నుంచి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది.మెదక్ లో కూలీ పనులకు వెళ్తూ జీవిస్తుంది.కాగా సోమవారం ఉదయం ఇంట్లో నుంచి కూలీ పనుల కోసం వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు.దీంతో ఇంటి వద్ద ఉన్న కుమారుడు రాజేష్ బంధువులకు సమాచారం అందించాడు. చుట్టూ పక్కల వెతికారు.ఆచూకీ లభించలేదు .మంగళవారం ఉదయం అటుగా వెళ్లిన స్థానికులు ఏడుపాయల సమీపంలోని చెలిమకుంట వద్ద అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతదేహన్ని గమనించి పోలీ సులకు సమాచారం అందిం చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.మృతురాలి ముఖంపై కర్రతో దాడి చేసిన బలమైన గాయం ఉండడంతో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని భావిస్తున్నారు.మృతురాలి సోదరుడు దేవయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తుచేసుకోండి

**– ప్రిన్సిపాల్ నిర్మల**




**కుందుర్పి మార్చి ,10 :** జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో కెజిబివి 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ అయ్యిందని ,కుందుర్పి మండల యస్,ఓ, ప్రిన్సిపాల్, నిర్మల మంగళవారం పేర్కొన్నారు. ఈ నెల 12 నుంచి ఏప్రిల్ 1న వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె వెల్లడించారు. ఈనేపథ్యంలో కేజీబీవీలోని 6వ ,తరగతికి 40 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరంలో 40 సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వివరించారు. అలాగే 7, 8, 9, 10 తరగతులు, ఇంటర్ రెండో సంవత్సరంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి కూడా ఏప్రిల్ 1 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆమె తెలిపారు. ముఖ్య సమాచారం,దరఖాస్తు విధానం ఇలా : కేవలం ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేయాలి ఆఫ్‌లైన్ దరఖా స్తులు స్వీకరించబడవు అని తెలిపారు.వెబ్‌సైట్: హెచ్,టి టిపియస్, ఎపికెజిబివి ఎపిసి ఎఫ్ యస్,యస్.ఇన్ ఎంపిక జాబితా విడుదల: ఏప్రిల్ 13వ తేదీన విద్యార్థుల జాబితా విడుదల చేస్తారు. ధృవపత్రాల పరిశీలన : ఏప్రిల్ 13 నుండి 17 వరకు సంబంధిత విద్యాలయాల్లో సర్టిఫికేట్ల పరిశీలన నిర్వ హించి, తరగతుల వారీగా సీట్లు కేటాయిస్తారు అని చెప్పారు.

# హెచ్ఏఎల్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**కుత్బుల్లాపూర్, మార్చి 10:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హెచ్ఏఎల్‌లో హెచ్ఏడబ్ల్యూ యూనియన్ ఆధ్వర్యంలో, మేనేజ్‌మెంట్ సహకారంతో వెల్ఫేర్ ఫండ్ సౌజన్యంతో హెచ్ఏఎల్ ఆడిటోరియంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పరిశ్రమ ఈడీ రామ్మోహనరావు, చీఫ్ ఆఫ్ ప్రాజెక్ట్స్ మురళీకృష్ణ, డిజైన్ జనరల్ మేనేజర్ సతీష్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మహిళా కార్మికులు, అధికారులు, అప్రెంటిస్ ట్రైనీలు పాటలు, నృత్యాలతో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పురుషుని విజయానికి వెనుక మహిళ కీలక పాత్ర పోషిస్తుందని, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఒక తల్లి, అక్క, చెల్లి, భార్యగా కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగాల్లోనూ మహిళలు ప్రతిభ చూపుతున్నారని అభినందించారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఏఎల్ డీజీఎం హెచ్ఆర్ సూర్యకాంత్ రౌత్, చీఫ్ మేనేజర్ ప్రహ్లాద్, యూనియన్ అధ్యక్షుడు, కన్వీనర్ కె. వెంకటాద్రి, గౌరవ అధ్యక్షుడు విజయప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, గణేష్, చంద్రరావు నాయక్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రామచందర్, మహిళా నాయకులు మంజుల, జాహ్నవి, భారతి, లత, నీలవేణి, భాగ్య, సునీత, గ్యానేశ్వర్, బాబీ, నాగార్జున, సుధీర్, వెంకటేశ్, వేణుగోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కుమార్, ప్రవీణ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# రోజూ ఉదయం ఈ జ్యూస్‌ను తాగితే ఎన్నో లాభాలు.. అనేక పోషకాలు పొందవచ్చు..



చాలా మంది ఆహారంగా తీసుకునే కూరగాయల్లో సొరకాయ కూడా ఒకటి. దీన్నే ఆనపకాయ అని కూడా పిలుస్తారు. సొరకాయతో పచ్చడి, కూర, పప్పు, స్వీట్స్ వంటి రకరకాల వంటకాలను తయారు చేస్తూ ఉంటారు. సొరకాయతో వివిధ రకాల వంటకాలు తయారు చేసి తీసుకోవడంతో పాటు దీనితో జ్యూస్ ను కూడా తయారు చేసి తీసుకోవచ్చు. సొరకాయ జ్యూస్ ను ఆయుర్వేదంలో అనేక అనారోగ్య సమస్యలకు ఔషధంగా ఉపయోగిస్తున్నారు. సొరకాయలో సుమారు 96 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని చల్లబరిచే, హైడ్రేట్ చేసే గుణాలను కలిగి ఉంటుంది. ఖాళీ కడుపుతో తీసుకుంటే మరింత మంచిదని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. నీటితో పాటు సొరకాయలో తక్కువ మొత్తంలో ప్రోటీన్, క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్ తో పాటు ఫైబర్, పొటాషియం, విటమిన్ సి వంటి పోషకాలు కూడా ఉంటాయి.

జీర్ణసమస్యలకు చెక్..సొరకాయలో తక్కువ కొవ్వుతో పాటు తక్కువ సోడియం ఉంటుంది కనుక ఇది త్వరగా జీర్ణమవుతుంది. ఇక పరగడుపున సొరకాయ జ్యూస్ ను తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. సొరకాయలో నీటితో పాటు కరిగే ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటుంది. సొరకాయ జ్యూస్ ను తీసుకోవడం వల్ల మలబద్దకం సమస్య తగ్గుతుంది. గ్యాస్, ఆమ్లత్వం వంటి సమస్యలు తగ్గుతాయి. జీర్ణ ఎంజైమ్స్ ఉత్తేజితం అవుతాయి. కడుపులో మంట వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. సొరకాయ జ్యూస్ తాగడం వల్ల సులభంగా బరువు తగ్గవచ్చు. 100 ఎంఎల్ సొరకాయ జ్యూస్ లో 12 నుండి 15 క్యాలరీలు మాత్రమే ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల ఎక్కువ సమయం ఆకలి అవ్వకుండా ఉంటుంది. దీంతో తక్కువ ఆహారాన్ని తీసుకోగలుగుతారు. సొరకాయలో పొటాషియం కూడా ఉంటుంది. కనుక ఈ జ్యూస్ ను తీసుకోవడం వల్ల సోడియం ప్రభావం తగ్గుతుంది. శరీరంలో అదనంగా ఉండే ద్రవాలు బయటకు పోతాయి. అధిక రక్తపోటు సమస్య అదుపులో ఉంటుంది.

గుండె ఆరోగ్యానికి..ఈ జ్యూస్ ను తీసుకోవడం వల్ల హృదయ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. శరీరాన్ని డిటాక్స్ చేయడంలో కూడా సొరకాయ జ్యూస్ సహాయపడుతుంది. ఈ జ్యూస్ ను తీసుకోవడం వల్ల కాలేయం, మూత్రపిండాల్లో డిటాక్సిఫికేషన్ ప్రక్రియ మెరుగుపడుతుంది. ఉదయం పూట ఖాళీ కడుపుతో ఈ జ్యూస్ ను తాగడం వల్ల శరీరం నుండి మలినాలు, విష పదార్థాలు బయటకు వెళ్తాయి. సొరకాయలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. కనుక ఈ జ్యూస్ ను తీసుకోవడం వల్ల చర్మం హైడ్రేట్ గా ఉండడంతో పాటు వృద్ధాప్య లక్షణాలు తగ్గుతాయి. ఈ విధంగా సొరకాయ జ్యూస్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని దీనిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.పరగడుపున మంచిది..

ఇక సొరకాయ జ్యూస్ ను ఉదయం పరగడుపున తీసుకోవడం మంచిది. పరగడుపున తీసుకోవడం వల్ల శరీరం హైడ్రేటెడ్ గా ఉంటుంది. అలాగే పోషకాలు చక్కగా అందుతాయి. అలాగే మధ్యాహ్నం భోజనానికి 20 నుండి 30 నిమిషాల ముందు కూడా తీసుకోవచ్చు. అయితే సాయంత్రం సమయంలో దీనిని తీసుకోకూడదని, సాయంత్రం సమయంలో తీసుకోవడం వల్ల ఇది కొందరిలో జీర్ణ సమస్యలు కలిగించవచ్చని వైద్యులు తెలియజేస్తున్నారు.

# తరతరాలకు తరగని స్ఫూర్తి ప్రదాత సావిత్రి పూలే

- ఆమె ఆశయ అడుగుజాడల్లో కొనసాగుతాం
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి పూలే వర్ధంతి వేడుకలు
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఆకాష్ నాయక్



**షాద్ నగర్ మార్చ్ 10:** సావిత్రిబాయి పూలే వర్ధంతి పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న ఆమె విగ్రహానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆకాష్ నాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... భారత తొలి మహిళా గురువుగా పేరుగాంచిన సావిత్రి పూలే మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలని అన్నారు. మహిళలు చదువుకోవడం కూడా నిషేధంగా ఉన్న కాలంలో బాలికల కోసం పాఠశాలలు ప్రారంభించి సమాజంలో విద్యా వెలుగులు నింపిన గొప్ప సంస్కర్తగా నిలిచారని తెలిపారు.దళితులు, అణగారిన వర్గాలకు విద్య మరియు సమాన హక్కులు కల్పించేందుకు ఆమె జీవితాంతం పోరాడారని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిర్మూలన, విధవల సంక్షేమం, కుల వివక్ష నిర్మూలన కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.నేటి యువత సావిత్రిబాయి పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకుని మహిళా విద్య,సామాజిక సమానత్వం, సమాజ అభి వృద్ధి కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలన్ని పరిశుభ్రంగా ఉండాలి


- అబ్బాయిపాలెం లో ప్రణాళిక పనులను పరిశీలనలో
- జెడ్పి సీఈవో పురుషోత్తం



**మరిపెడ :** రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ప్రజాపాలన 99 రోజుల ప్రణాళిక పనులలో భాగంగా అన్ని గ్రామాలు పరిశుభ్రంగా పచ్చదనంతో ఉండాలని మహబూబాబాద్ జిల్లా జడ్పీ సీఈవో పురుషోత్తం అన్నారు. మంగళవారం మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామపంచాయతీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. మురికి కాలువలో చెత్త ఉండవద్దని, మంచినీళ్ల పంపుల వద్ద మురికిగుంటలు లేకుండా శుభ్రంగా ఉంచాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. పంచాయతీ కార్యదర్శులు 99 రోజుల ప్రణాళిక పనులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి వేణుగోపాల్ రెడ్డి, ఎంపీ ఓ ధారావత్ సోమల నాయక్, పంచాయతీ కార్యదర్శి బొమ్మ రెడ్డి శ్రీలక్ష్మి, కారోబార్ అలవాల యాదగిరి, గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 14వార్డు అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన చేయిస్తున్న

**– కౌన్సిలర్ జాటోతు సురేష్ నాయక్**





**మరిపెడ :** చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు అంగన్ వాడి కేంద్రాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరూ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని 14వ వార్డు కౌన్సిలర్ జాటోతు సురేష్ నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మరిపెడ మున్సిపాలిటీ 14వ వార్డులోని అంగన్ వాడి కేంద్రాన్ని 4వ వార్డు కౌన్సిలర్ మెరుగు రాముతో కలిసి సందర్శించి సెంటర్ నిర్వహణ తీరును పరిశీలించి చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంది స్తున్న సేవలపై ఆరా తీశారు. పిల్లల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మెనూ ప్రకారం పిల్లలకు పరిశుభ్రమైన, రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అంగన్ వాడి కేంద్రాలలో పిల్లలు, గర్భిణీలు, బాలింతల పట్ల పరిపూర్ణమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను, పోషకాహారాన్ని తల్లులు, పిల్లలు, బాలింతలు సక్రమంగా.వినియోగించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు ప్రతి నెల ప్రభుత్వం ద్వారా అందే పాలు, గుడ్లు, బాలామృతాన్ని సకాలంలో తీసుకొని, పిల్లలను ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రతి రోజూ అంగన్ వాడి కేంద్రానికి పంపించాలని సూచించారు.

# పురపాలక సంఘం చైర్మన్ కి ఘన సన్మానం



**రాయికల్**

వందేమాతరం యూత్ రాయికల్ ఆధ్వర్యంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ ను మరియు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచిన ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మరియు యువత మంచి సేవల కార్యక్రమాలు నిర్వహిస్తు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ,రాకేష్ నాయక్,పురె శ్రీధర్, ప్రెస్ క్లబ్ జెఎసి అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ నాయకులు మచ్చ శేఖర్, బత్తిని నాగరాజు, తోపారపు సురేష్, కునారపు భూమేష్, యూత్ సభ్యులు లింగంపెల్లి శంకర్,చింతకుంట రాజేష్,చిలుక సత్యానంద్ ,బద్దిన పెల్లి ప్రశాంత్, కుంచాలు ప్రవీణ్ ఆడేపు మనోజ్ భిమానాతి రాజు,మిట్టపల్లి శ్రీనాథ్, వాసాలరాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# పరీక్ష ప్యాడ్స్ పెన్నులు పంపిణీ

**వందేమాతరం యూత్ సేవలు అభినందనీయం**



**రాయికల్** :రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల మరియు బాలుర పాఠశాలలో వందేమాతరం యూత్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేశారు ఇట్టి సందర్భంగా మండల విద్యాధికారి రాఘవులు మాట్లాడుతు యువత సామాజిక సేవలు చేయడం అభినందనీయం అని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నులు ఇవ్వడం ద్వార ప్రభావితం అయ్యి మరింత యూత్ సేవలకు ముందుకు వచ్చే అవకాశం ఉంటుందని,ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి యువత కృషి చేయాలని దాంతో ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు యూత్ సభ్యులు మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలోమధ్య తరగతి విద్యార్థుల చదువు కోసం వారి కుటుంబ సభ్యులు ఎంతో కష్టపడతారని వారి కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని కష్టపడి చదివి అత్యున్నత మార్కులు సాధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పురె శ్రీధర్ ప్రెస్ క్లబ్ జెఎసి అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ నాయకులు మచ్చ శేఖర్, బత్తిని నాగరాజు, తోపారపు సురేష్, కునారపు భూమేష్, యూత్ సభ్యులు లింగంపల్లి శంకర్,చింతకుంట రాజేష్ ,చిలుక సత్యానంద్ ,బద్దిన పల్లి ప్రశాంత్,కుంచాల ప్రవీణ్ ఆడేపు మనోజ్ భిమానాతి రాజు,మిట్టపల్లి శ్రీనాథ్,వాసాలరాం ప్రసాద్, పాలెపు నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు

# పరీక్ష సామగ్రి అందజేత



**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్ట్ పెద్దశంకరంపేట** : సాంఘీక సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు మంగళవారం పరీక్ష సామగ్రి అందజేశారు. చదువుకుంటున్న 8,9 తరగతుల విద్యార్థులకు 8 రకాల పరీక్ష సామగ్రి, పదోతరగతి విద్యార్థులు పది రకాల విద్యార్థులకు ఆల్టెన్వన్ బుక్లెట్లను అందించడం జరిగిందని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని హస్టల్ వెల్ఫేర్ అధికారి సత్యం వసతి గృహంలో సామగ్రిని అందించారు గత మూడు నెలల క్రితం పది త్తను ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.

# నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం.



**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్ పెద్దశంకరంపేట:**మండల పరిధిలోని చీలాపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ప్లాంట్ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాయిని మధు, సర్పంచ్ జగ్గు కవిత, ఎంపీఓ జాకీర్హుస్సేన్లు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా గ్రామపంచాయితీ ఆవరణలో వాటర్ ప్లాంటు ప్రారంభించామని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని, గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింలు, వార్డు సభ్యులు కాశయ్య. గురు,మల్లయ్య, జానయ్య,సాయిరెడ్డి, విజయ్, ప్రతాప్రెడ్డి తదితరులున్నారు.

# పాఠశాల దగ్గర కాంపౌండ్ వాల్ కిచెన్ ప్రారంభోత్సవం చేసిన స్థానిక సర్పంచ్

**మంజుల వెంకటేష్**





**వికారాబాద్ జిల్లా మార్చి 11:**పూడూరు మండలం పరిధిలో తుర్క ఎన్కేపల్లి గ్రామం లో పాఠశాల కాంపౌండ్ వల్ల కట్టడానికి పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి సహకారంతో స్థానిక సర్పంచ్ పర్సమొల్లా మంజుల వెంకటేష్ ఆధ్వర్యంలో పాఠశాల కాంపౌండ్ వాల్ చుట్టు పెట్టడానికి భూమి పూజ చేసిన స్థానిక సర్పంచ్ మంజుల వెంకటేష్ ఈ కార్యక్రమం లో పాల్గొన్న గ్రామ ఉపసర్పంచ్ గడ్డమీది చెన్నయ్య వార్డు నెంబర్స్ ఒకటో వార్డ్ నెంబర్ గుంతపల్లి రాములు రెండో వార్డ్ నెంబర్ గుంతపల్లి అక్షిత మూడో వార్డు నెంబర్ సాకలి సంతోష్ నాలుగో వార్డ్ నెంబర్ సుక్క లక్ష్మమ్మ ఐదో వార్డ్ నెంబర్ వంటి జ్యోతి ఆరో వార్డ్ నెంబర్ సుదర్శన్ గడ్డమీద చిన్నయ్య ఎనిమిదో వార్డ్ నెంబర్ ఈడిగ నవీన్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవ రెడ్డి నర్సింహం రెడ్డి మంటి నర్సింహులు పాల్గొన్నారు

# చదువు చెప్పని సార్ మాకొద్దు.. మా బతుకులతో ఆడుకోవద్దు: విద్యార్థుల ఆక్రందన"

**అమావాస్యకో పున్నానికో వచ్చే 'అయ్యవారు'..**
**ఆగమవుతున్న విద్యార్థుల చదువు!**
**విట్యాల హెచ్ఎం నిర్లక్ష్యంపై ఉగ్రరూపం దాల్చిన విద్యార్థులు!**
**హెచ్ఎం రాకను నిరసిస్తూ విద్యార్థులు పాఠశాలకు తాళం వేసి, నేరుగా సర్పంచ్ ఇంటికి వెళ్లారు.**
**మీకు పనులు ఉంటే మా సార్ ని అక్కడే ఉంచుకోండి, మాకు పాఠాలు చెప్పేందుకు ఇంకో టీచర్ని పంపండి**







**షాద్ నగర్ :**ఒకవైపు తెలంగాణ ప్రభుత్వం "బడిబాట" అంటూ విద్యార్థులను బడికి రమ్మని పిలుస్తుంటే, మరోవైపు బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఒక ప్రధానోపా ధ్యాయుడు మాత్రం విద్యార్థుల భవిష్యత్తును గాలికొదిలేశారు. రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం విట్యాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి తీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

జనవరి 26న కనిపించారు.. మళ్ళీ ఇప్పుడో!

పాఠశాలకు హెడ్ మాస్టర్ (HM), పైగా ఆయనే ఇంగ్లీష్ టీచర్. కానీ, ఆయన దర్శనం విద్యార్థులకు 'అమావాస్య కో పున్నానికో' అన్నట్లుగా మారింది. జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున జెండా ఎగురవేసేందుకు వచ్చిన సార్, మళ్ళీ ఇప్పటివరకు పాఠశాల గడప తొక్కలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఇంగ్లీష్ బోధించే వారు లేక వారి చదువులు "ఎక్కడ వేసిన గొంగడి అక్కడే" అన్న చందంగా మారాయి.

పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరం

మరో కొన్ని రోజుల్లో వార్షిక పరీక్షలు (SSC Exams) ఉన్న తరుణంలో, సిలబస్ పూర్తి చేయాల్సింది పోయి, 'ఏదో పని ఉంది' అంటూ కాలక్షేపం చేయడంపై విద్యార్థులు మండిపడుతున్నారు. "ఒక సబ్జెక్టులో ఫెయిల్ అయినా మా జీవితాలు ఆగమైపోతాయి,మా బతుకులతో ఎందుకు ఆడుకుంటున్నారు?" అంటూ పదో తరగతి విద్యార్థులు కన్నీటి పర్యంతమవుతున్నారు. అరకొరగా వచ్చి వెళ్లే సార్, కనీసం పాఠాలు చెప్పే తీరిక లేనంతగా ఏ పనుల్లో నిమగ్నమయ్యారని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.

ఎంఈఓ సమాధానంపై విస్మయం!

హెచ్ఎం రాకను నిరసిస్తూ విద్యార్థులు పాఠశాలకు తాళం వేసి, నేరుగా సర్పంచ్ ఇంటికి వెళ్లారు. సర్పంచ్ ఈ విషయంపై ఎంఈఓ కి ఫోన్ చేయగా, "మీ ప్రిన్సిపాల్ గారికి వేరే పని ఉంది, 12వ తేదీ తర్వాత వస్తారు" అని సమాధానం ఇవ్వడం కొసమెరుపు. ప్రభుత్వ పాఠశాల అంటే విద్యార్థులకు విద్యను అందించడమా? లేక అధికారుల వ్యక్తిగత పనులు చక్కబెట్టుకోవడమా? అని విద్యార్థులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. మీకు పనులు ఉంటే మా సార్ ని అక్కడే ఉంచుకోండి, మాకు పాఠాలు చెప్పేందుకు ఇంకో టీచర్ని పంపండి. మా చదువులను ఎందుకు ఆగం చేస్తున్నారు?"

విట్యాల పాఠశాల విద్యార్థుల ఆవేదన.

సీఎం రేవంత్ రెడ్డి ఆశయాలకు తూట్లు!

ఒక్క విద్యార్థి ఉన్నా సరే పాఠశాలను నడిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తుంటే, ఇక్కడ వందలాది మంది విద్యార్థులు ఉన్నా బోధించే టీచర్ లేకపోవడం ప్రభుత్వ వ్యవస్థల వైఫల్యానికి అద్దం పడుతోంది. ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ, విధులకు గైర్హాజరవుతూ, విద్యార్థుల భవిష్యత్తును కాలరాస్తున్న ఇలాంటి టీచర్లపై మరియు వారికి వత్తాసు పలుకుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే సదరు హెచ్ఎంను సస్పెండ్ చేయాలని విట్యాల గ్రామస్థులు మరియు విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు

# సావిత్రిబాయి పూలే కు భారతరత్న ఇవ్వాలి

**-ప్రముఖ సంఘ సేవకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ నేత**



**/కోహెడ(సిద్దిపేట జిల్లా)మర్చి 10:**సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద చదువుల తల్లి తొలితర భారతదేశం ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 129 వర్ధంతి సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోహెడ గ్రామ సర్పంచ్ బందెల సుజాత బాలకిషన్ ప్రముఖ సంఘ సేవకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్ర బోస్ హాజరై వారి చేతుల మీదుగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల స్త్రీల విద్య అభివృద్ధి కోసం కృషిచేసిన తొలితరం ఉద్యమకారిణి చదువులు చెప్పిన తల్లి సావిత్రి పూలే అని వారు కొనియాడారు సమాజంలో బ్రాహ్మణ అవమానాలు చేసిన ఎన్ని అవమానులైన ఎదుర్కొన్న మడమ తిప్పని వీర వనిత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.సమాన హక్కుల కోసం సత్యశోధన అనే సంస్థను స్థాపించి బాల్య వివాహాలు నిర్మూలన కోసం స్త్రీల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా పూలే దంపతులు విశ్వసించారని వారున్నారు.అంటరానితన నిర్మూలన కోసం ప్రజలను చైతన్యం చేసిన మహనీరాలని వారు అన్నారు.కుల మతాలకు అతీతంగా సమాజం ని ప్రేమించిన ప్రేమ స్వరూపుని వారు కొనియాడారు ఆధునిక విద్య ద్వారానే మహిళలు విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన మనిషిని వారన్నారు కేంద్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే కు భారతరత్న ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందాల వెంకటేష్ గౌడ్,కోహెడ మండల బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు వేముల వీరస్వామి,సామాజి కార్యకర్త డాక్టరరేట్ జయశంకర్,వేముల శ్రీనివాస్ బాలు,తాడెం బాలయ్య, రామచంద్రం,మల్లేశం, మల్లయ్య, కమలాదేవి, మల్లవ్వ, రజిత, శారద,కవిత,మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన

**చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**రాయికల్ :**రాయికల్ మండల కేంద్రంలో పారిశుధ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి -- ఇటిక్యాల గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్, అంగన్‌వాడి, పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మంగళవారం రాయికల్ మండల కేంద్రంలో పారిశుధ్య పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలనీలు, మార్కెట్ ప్రాంతాలు మరియు ప్రజా ప్రదేశాల్లో నిర్వహిస్తున్న శుభ్రత కార్యక్రమాలను పరిశీలించి, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా నిరంతరం శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. పట్టణ ప్రజలకు శుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం కోసం పారిశుధ్య పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.అనంతరం మండలంలోని ఇటిక్యాల గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ నిర్మాణ దశలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్, అంగన్‌వాడి కేంద్రం మరియు జెడ్పిహెచ్ఎస్ పాఠశాల భవనాల పనులను పరిశీలించారు. చేపడుతున్న నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజలకు త్వరితగతిన ఆరోగ్య, విద్యా సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, విద్య మరియు పోషకాహార సేవలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ సమయపాలనతో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి ఇ ఓ కె. రాము, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్,తహసీల్దార్, ఎంపీడీఓ, మున్సిపల్ చైర్మన్, స్థానిక సర్పంచ్, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా బాల వికాస్ వాటర్ ప్లాంట్

**-తాగునీటికి తిప్పలు**





**శంకరపట్నం: / మార్చి/10:**గ్రామీణ ప్రాంత ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలన్న లక్ష్యంతో లక్షలాది రూపాయలు ఖర్చు చేశి నిర్మించిన బాల వికాస్ వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా మారింది.శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామంలో ఆగస్టు 2023 లో బాల వికాస్ వాటర్ ప్లాంటులను గ్రామ ప్రజల సమన్వయంతో ఏర్పాటు చేశారు.నాటి నుంచి కొంత కాలం వాడుక లో ఉన్న బాలవికాస్ వాటర్ ప్లాంట్లు కాలక్రమేణా నిరుపయోగంగా మారింది.గ్రామ ప్రజలకు శుద్ధిజలం కరువైంది.బాలవికాస్ యజమాన్యానికి, వాటర్ ప్లాంట్ నిర్వాహలకు తెలిపిన పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వేసవికాలం దృష్ట్యా పక్క గ్రామం నుండి ఒక్కొక్క వాటర్ క్యాన్ కి రూ.20 ఖర్చు చేయాల్సి వస్తుందని గ్రామ ప్రజలు తెలిపారు.ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బాలవికాస్ అధికారులపై బాల వికాస్ ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని ప్లాంటును వాడుకలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

# చివ్వేంలలో విషాదం.. కరెంట్ షాక్‌తో యువ రైతు మృతి



**సూర్యాపేట జిల్లా** చివ్వెంల మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ సరఫరాను తనిఖీ చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి యువ రైతు మృతి చెందాడు.మండలంలోని వట్టి కాంపాడ్ (చివ్వెంల కాంపాడు) కు చెందిన వీరబోయిన సైదులు (32) అనే యువ రైతు పొలాల్లోని విద్యుత్ సరఫరా సరిగా ఉందో లేదో చూసేందుకు ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లాడు. ఈ సమయంలో అకస్మాత్తుగా కరెంట్ షాక్ తగలడంతో అక్కడికక్కడే కుప్పకూలాడు.గమనించిన స్థానికులు వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.సైదులు మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# నాగసర్ప దోషం కుజ దోషం ఉన్నవారు తప్పకుండా దర్శించాల్సిన ముక్తి నాగ క్షేత్ర మహిమ




జ్యోతిష్య శాస్త్రం ప్రకారం జాతకంలో కుజ దోషం ఉన్నా, నాగసర్ప దోషం, కాలసర్ప దోషం ఉన్నా జీవితం దుర్భరమవుతుంది. జీవితంలో ఆశించిన అభివృద్ధి లేకపోవడం, వివాహం ఆలస్యం కావడం, సంతానం కలగక పోవడం, చర్మ సంబంధమైన వ్యాధులు వేధించడం వంటి సమస్యలు ఈ దోషాల కారణంగానే వస్తుంటాయి. సాధారణంగా 'సర్పదోషం' అని తెలియగానే కంగారు పడిపోతుంటారు. ఆ దోష నివృత్తికి ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. అనేక క్షేత్రాలు దర్శిస్తుంటారు. ఈ సందర్భంగా నాగ సర్ప దోషాలు, కుజ దోషాలు ఉన్నవారు ఏ క్షేత్రాన్ని దర్శించడం వలన ఎక్కువ ఫలితం పొందుతారో ఈ కథనంలో తెలుసుకుందాం.నాగ సర్ప దోష బాధితుల పాలిట ఆశాకిరణంనాగ సర్ప దోషాలతో బాధపడే వారి పాలిట ఈ క్షేత్రం ఒక ఆశాకిరణమని చెప్పవచ్చు. ఎంతో మహిమాన్వితమైన క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రం పేరు 'శ్రీ క్షేత్ర ముక్తి నాగ'! ఈ క్షేత్రంలో అడుగు పెట్టగానే, నాగ లోకంలోకి ప్రవేశించిన అనుభూతి కలుగుతుంది. ఇంతకూ ఈ క్షేత్రం ఎక్కడుంది? క్షేత్ర విశేషాలేమిటో తెలుసుకుందాం.'శ్రీ క్షేత్ర ముక్తి నాగ' క్షేత్రం ఎక్కడుంది?సుబ్రహ్మణ్య క్షేత్రాలలో ఎంతో విశిష్టమైనదిగా భావించే 'శ్రీ క్షేత్ర ముక్తి నాగ' క్షేత్రం కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరు నగరానికి సమీపంలో వెలసి ఉంది. ఇక్కడ సుబ్రహ్మణ్యుడు నాగదేవత రూపంలో కొలువై ఉన్నాడు.ఆలయ విశేషాలు'శ్రీ క్షేత్ర ముక్తి నాగ' క్షేత్రంలో మొదటిసారి అడుగు పెట్టిన వారికి నాగ లోకం లోకి ప్రవేశించిన అనుభూతి కలుగుతుంది. అంతగా ఇక్కడ అనేక నాగదేవతా ప్రతిమలు కొలువుదీరి కనిపిస్తూ ఉంటాయి. ఇక గర్భాలయంలోకి ప్రవేశించగానే గుండె ఝల్లుమంటుంది. పీఠ భాగాన్ని కలుపుకుని 12 అడుగుల ఎత్తు, 7 పడగలు గల నాగదేవత ప్రతిమ గర్భాలయంలో దర్శనమిస్తుంది. నల్లరాతితో మలచబడిన ఈ విగ్రహంలో దైవత్వం ఉట్టిపడుతూ ఉంటుంది.మహిమాన్వితంఇక్కడి నాగదేవత మహిమాన్వితమైనదనీ, సర్పదోష బాధల నుంచి వెంటనే విముక్తి ప్రసాదిస్తుందని అర్చకులు చెబుతుంటారు. అందుకే సర్ప దోషం కారణంగా ఇబ్బందులు పడుతున్న భక్తులు ఎక్కువగా ఇక్కడికి వస్తుంటారు. నాగదేవతను దర్శించుకుని, శాంతి హోమాలు చేయించుకుంటూ వుంటారు. నాగదేవత చూపిన మహిమలు అనేకం ఇక్కడ ఆధారాలతో సహా కనిపించడం ఈ క్షేత్ర ప్రాశస్త్యాన్ని చాటుతుంది.పూజోత్సవాలుఎంతో ప్రసిద్ధి పొందిన 'శ్రీ క్షేత్ర ముక్తి నాగ' ఆలయంలో ప్రతిరోజు నిత్యపూజలు ద్రవిడ సంప్రదాయ రీతిలో జరుగుతాయి. ప్రతి మంగళవారం, ఆదివారం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరుగుతాయి. శ్రావణ మాసంలో వచ్చే నాగ పంచమి, కార్తిక మాసంలో వచ్చే నాగుల చవితి, మార్గశిర మాసంలో వచ్చే సుబ్రహ్మణ్య షష్ఠి ఇక్కడ ప్రధాన పండుగలు. ముఖ్యంగా 'సుబ్రహ్మణ్య షష్ఠి' ని ఇక్కడ ఘనంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఇక్కడికి వచ్చి నాగదేవతను దర్శించి మొక్కులు చెల్లించుకుంటూ ఉంటారు. ఇక నాగ సర్ప దోషాలకు కూడా ఇక్కడ ప్రత్యేక పూజలు జరుగుతాయి.దర్శనఫలం'శ్రీ క్షేత్ర ముక్తి నాగ' క్షేత్రాన్ని దర్శించి పూజలు జరిపించుకుంటే నాగసర్పం దోషాల నుంచి విముక్తి లభిస్తుందని విశ్వాసం. ఈ క్షేత్రాన్ని దర్శించి ఎంతోమంది కల్యాణ యోగాన్ని, సంతాన భాగ్యాన్ని పొందినట్లుగా స్థానికులు చెబుతుంటారు.మనం కూడా నాగసర్ప 'శ్రీ క్షేత్ర ముక్తి నాగ' క్షేత్రాన్ని దర్శిద్దాం, తరిద్దాం!ఓం శ్రీ సుబ్రహ్మణ్య స్వామినే నమః!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# చార్మినార్ వద్ద రోహింగ్యాలు తమ జెండా ఎగరవేశారా..?






రోహింగ్యాల గురించి సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ అవుతోంది. రోహింగ్యాలను హైదరాబాద్ చార్మినార్‌ను ముడిపెట్టి ఈ వీడియో వైరల్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైరల్ వీడియోలోని నిజమెంత అనే సంగతిని ఫ్యాక్ట్ చెకింగ్ ద్వారా పరిశీలించాం. ఫ్యాక్ట్ చెకింగ్‌లో వైరల్ వీడియో తప్పుదోవ పట్టించేదిగా తేలింది.రోహింగ్యాల గురించి సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ అవుతోంది. రోహింగ్యాలను హైదరాబాద్ చార్మినార్‌ను ముడిపెట్టి ఈ వీడియో వైరల్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైరల్ వీడియోలోని నిజమెంత అనే సంగతిని ఫ్యాక్ట్ చెకింగ్ ద్వారా పరిశీలించాం. ఫ్యాక్ట్ చెకింగ్‌లో వైరల్ వీడియో తప్పుదోవ పట్టించేదిగా తేలింది.రోహింగ్యాల అంశం మన దేశంలో ఎప్పుడూ వార్తల్లో నానుతూనే ఉంటుంది. ఇప్పుడు కూడా మరోసారి తెరపైకి వచ్చింది. రోహింగ్యా ముస్లింలు మయన్మార్‌లో శతాబ్దాలుగా నివసిస్తున్నారు. అయితే మయన్మార్‌లో వారికి సరైన గుర్తింపు లేదు. శతాబ్దాలుగా వివక్షను ఎదుర్కొంటూనే వస్తున్నారు. 1982 నుంచి వారికి మయన్మార్ పౌరసత్వం లభించలేదు. దీంతో మయన్మార్‌లో వారికి ప్రాథమిక హక్కులు, రక్షణ లభించలేదు. ఈ నేపథ్యంలో మయన్మార్ వీడి ఇతర దేశాలలో తలదాచుకోడానికి రోహింగ్యాలు ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు. మయన్మార్‌లోని రఖైన్‌లో భారీ హింస తర్వాత.. 2027 ఆగస్టు నుంచి రోహింగ్యాల వలస ప్రారంభమైంది. మయన్మార్‌ను వీడి లక్షలాది మంది రోహింగ్యాలు బంగ్లాదేశ్, భారత్ సహా పొరుగు దేశాలలో ఆశ్రయం పొందుతున్నారు. మనదేశంలో సుమారుగా 40,000 మంది రోహింగ్యాలు జమ్మూ, హైదరాబాద్ , ఢిల్లీలలో ఉన్నట్లు లెక్కలు చెప్తున్నాయి. అయితే వారికి ఇక్కడ ఎలాంటి పత్రాలు కూడా లేవు.

క్లెయిమ్ ఏంటీ?అయితే హైదరాబాద్‌లోని చార్మినార్ వద్ద రోహింగ్యాలు బంగ్లాదేశ్ జెండాను ప్రదర్శించారంటూ నెట్టింట వీడియో వైరల్ అవుతోంది. "హైదరాబాద్ లో రోహింగ్యాలు! ఇది మ్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో వేల మంది ముస్లింలు, యువకులు పాల్గొన్నారు. ఫలక్‌నుమాలోని దర్గా క్వాద్రీ చమన్ నుంచి అలియాబాద్ - శాలిబండ - మొఘల్‌పురా మీదుగా చార్మినార్ సమీపంలోని మక్కా మసీదు వరకు మిలాద్ ఉన్ నబీ ర్యాలీ సాగింది. హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల నుంచి ప్రజలు చిన్న చిన్న ఊరేగింపుల ద్వారా ప్రధాన ఊరేగింపులోకి చేరారు.మరోవైపు ఫ్యాక్ట్ చెకింగ్‌లో భాగంగా పాలస్తీనా జెండా కోసం గూగుల్ సెర్చ్ చేసినప్పుడు., వైరల్ వీడియోలో ఉన్న జెండా.. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో వాడిన జెండా ఒకటేనని తెలిసింది. అలాగే వైరల్ వీడియోలోని జెండాను బంగ్లాదేశ్ జెండాతో పోల్చితే, పూర్తిగా భిన్నంగా ఉంది. కావున వైరల్ వీడియె జెండా...! ఎవరేం పీకలేరు!" అంటూ ఓ వ్యక్తి జెండా ఎగరేస్తున్న వీడియో వైరల్ అవుతోంది.దీనికి తోడు మరికొన్ని పోస్టులు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ క్యాప్షన్స్ ద్వారా వైరల్ వీడియోలో ఉన్నది రోహింగ్యా ముస్లింలు అనే వాదనను నెట్టింట ప్రచారం చేస్తున్నారు.అసలు నిజమేంటి?అయితే వైరల్ వీడియో తప్పుదోవ పట్టించేదిగా ఫ్యాక్ట్ చెకింగ్‌లో తేలింది. వైరల్ వీడియోలోని వ్యక్తి రోహింగ్యా జెండా లేదా బంగ్లాదేశ్ జెండాను ప్రదర్శించలేదు. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో పాలస్తీనా జెండాను ప్రదర్శించాడు.

ఎలా తెలిసిందంటే?వైరల్ వీడియో కీ ఫ్రేములను గూగుల్ రివర్స్ ఇమేజ్ సెర్చ్ చేసినప్పుడు .. ఆ వీడియోను షేర్ చేసిన కొన్ని సోషల్ మీడియా పోస్టులు కనిపించాయి. ఏష్ట్రవ శ్రీశీర్ ఎవఝఎవ శీట 90ం' అనే ాతీశీఎవంంఆశీఅ, టైటిల్‌తో వీడియో పబ్లిష్ చేశారు.అలాగే 2025, ఫిబ్రవరి 15న ఫేస్‌బుక్ పోస్ట్‌లో అదే వీడియోను షేర్ చేశారు. " మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో, పాలస్తీనియన్ జెండాలు కనిపించాయి. భారతదేశ జెండాలు కనిపించలేదు. ఈ అసమానత కొన్ని విలువల గురించిన ప్రశ్నలను లేవనెత్తుతోంది అంటూ క్యాప్షన్ రాసుకొచ్చారు.హాన్స్ ఇండియాలో ప్రచురించిన కథనం ప్రకారం, మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు 2024 సెప్టెంబర్‌లో నిర్వహించారు. మర్కజీ మిలాద్ జూలూస్ కమిటీ ఓల్డ్ సిటీలో ఈ ర్యాలీ నిర్వహించింది.ఈ ర్యాలీలో వేల మంది ముస్లింలు, యువకులు పాల్గొన్నారు. నుమాలోని దర్గా క్వాద్రీ చమన్ నుంచి అలియాబాద్ - శాలిబండ - మొఘల్‌పురా మీదుగా చార్మినార్ సమీపంలోని మక్కా మసీదు వరకు మిలాద్ ఉన్ నబీ ర్యాలీ సాగింది. హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల నుంచి ప్రజలు చిన్న చిన్న ఊరేగింపుల ద్వారా ప్రధాన ఊరేగింపులోకి చేరారు.ఈ ర్యాలీలో వేల మంది ముస్లింలు, యువకులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో వేల మంది ముస్లింలు, యువకులు పాల్గొన్నారు.

మరోవైపు ఫ్యాక్ట్ చెకింగ్‌లో భాగంగా పాలస్తీనా జెండా కోసం గూగుల్ సెర్చ్ చేసినప్పుడు., వైరల్ వీడియోలో ఉన్న జెండా.. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో వాడిన జెండా ఒకటేనని తెలిసింది. అలాగే వైరల్ వీడియోలోని జెండాను బంగ్లాదేశ్ జెండాతో పోల్చితే, పూర్తిగా భిన్నంగా ఉంది. కావున వైరల్ వీడియోలో రోహింగ్యాలు బంగ్లాదేశ్ జెండాను ఎగురవేశారనే వాదన తప్పుదోవ పట్టించేది. ఆ వ్యక్తి ఊపిన జెండా పాలస్తీనా జెండా అని రోహింగ్యాలకు చెందినది కాదని తేలింది.

దీని ప్రకారం హైదరాబాద్‌లోని చార్మినార్ దగ్గర రోహింగ్యా వర్గానికి చెందిన వ్యక్తులు బంగ్లాదేశ్ జెండాను ఊపారన్న వైరల్ వీడియో తప్పుదోవ పట్టించేది. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో పాల్గొన్న వ్యక్తి పాలస్తీనా జెండాను ప్రదర్శిస్తే.. దానిని రోహింగ్యాల జెండా అంటూ తప్పుదోవ పట్టిస్తున్నారని ఫ్యాక్ట్ చెకింగ్ ద్వారా ధ్రువీకరిస్తున్నాం.

# ఫటాఫట్ బ్రేక్‌ఫాస్ట్




ఉరుకులు పరుగుల జీవితంలో చాలామంది చేసే అతిపెద్ద పొరపాటు బ్రేక్‌ఫాస్ట్ స్కిప్ చేయడం. రాత్రంతా ఖాళీ కడుపుతో ఉన్న మన శరీరానికి ఉదయం పూట సరైన పోషకాలు అందడం ఎంతో అవసరం. ముఖ్యంగా ప్రొటీన్ అధికంగా ఉండే అల్పాహారం తీసుకోవడం వల్ల కండరాల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, రోజంతా ఉత్సాహంగా పని చేయడానికి కావాల్సిన శక్తి లభిస్తుంది. కానీ, బ్రేక్‌ఫాస్ట్ తయారీకి టైమ్ వేస్ట్ అని చాలామంది బ్రంచ్‌కు మొగ్గు చూపుతున్నారు. కానీ, పదకొండు కొట్టే దాకా కడుపు మాడ్చుకోవం సరికాదని ఆహార నిపుణులు అంటున్నారు. అల్పాహారం తయారీకి సమయం వృథా అనే కదా మీ బాధ! ఈ వెరైటీలు ఫటాఫట్ చేసుకోవచ్చు. ప్రొటీన్ కంటెంట్ ఎక్కువగా ఉండే ఈ పదార్థాలను బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకుంటే.. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం.పనీర్ బుర్జీ: పనీర్ ప్రొటీన్‌కు నిలయం. ఇది చాలా త్వరగా జీర్ణం కావడమే కాకుండా రుచిగా కూడా ఉంటుంది. ఒక కప్పు తురిమిన పనీర్, ఒక చిన్న టమాటా, పచ్చిమిర్చి, పసుపు, ఉప్పు, కొద్దిగా నూనె లేదా నెయ్యి సిద్ధం చేసుకోవాలి. పాన్‌లో కొద్దిగా నూనె వేసి పోపు దినుసులు వేసి, తర్వాత టమాటాలు వేసి మగ్గనివ్వాలి. అందులో పసుపు, పచ్చిమిర్చి వేసి, తురిమిన పనీర్, ఉప్పు కలపాలి. 3-4 నిమిషాల పాటు వేయిస్తే పనీర్ బుర్జీ సిద్ధమవుతుంది.గ్రీక్ యోగర్ట్-నట్స్ బౌల్: వంట చేసే సమయం కూడా లేని వారికి ఇది బెస్ట్ ఆప్షన్. ఇది కేవలం ఐదు నిమిషాల్లోనే సిద్ధం చేసుకోవచ్చు. 1 కప్పు గ్రీక్ యోగర్ట్ (పెరుగు), బాదం పప్పులు, చియా విత్తనాలు, ఒక అరటిపండు, కొద్దిగా తేనె ఉంటే చాలు ఈ వెరైటీ రెడీ చేసుకోవచ్చు. ఒక గిన్నెలో పెరుగు తీసుకుని, పైన అరటిపండు ముకలు, బాదం, చియా విత్తనాలు వేసి చివర్లో కాస్త తేనే కలుపుకొంటే చాలు. చిటికెలో బ్రేక్‌ఫాస్ట్ సిద్ధంగా ఉంటుంది.శనగపిండి అట్లు: శాకాహారులకు శనగపిండి ఒక అద్భుతమైన ప్రొటీన్ వనరు. ఒక కప్పు శనగ పిండి, సన్నగా తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, పసుపు, నీరు పక్కన పెట్టుకోండి. శనగపిండిని గంట జారుడుగా కలుపుకొని అందులో ఉల్లిపాయలు, మిర్చి, పసుపు మిక్స్ చేసకోండి. పెనంపై కొద్దిగా నూనె వేసి అట్లు పోసుకోవాలి. రెండు వైపులా ఎర్రగా కాల్చుకుంటే పోషకాలతో కూడిన బ్రేక్ ఫాస్ట్ రెడీ.మొలకలు-ఉడికించిన గుడ్డు: ఒక కప్పు మొలకెత్తిన గింజలు, రెండు ఉడికించిన గుడ్లు, నిమ్మరసం, మిరియాల పొడి, ఉప్పుతో దీనిని చేసుకోవచ్చు. ఒక గిన్నెలో మొలకలు తీసుకుని, నిమ్మరసం, ఉప్పు, మిరియాల పొడి కలపాలి. పైన ఉడికించిన గుడ్డు ముకలను పెట్టుకుని తింటే చాలాసేపటి వరకు ఆకలి వేయదు.సకినాల పిండి కలపడం ఒక కళ అయితే.. వాటిని చుట్టడం బ్రహ్మవిద్యే! అది అన్ని చేతులకూ చిక్కదు. ఎన్ని మెలికలు తిప్పామన్నది ఇక్కడ ముఖ్యం కాదు. అరచేతిలో పిండిని ఎంత కోమలంగా పట్టుకున్నామన్నది ఇంపార్టెంట్. పిండిముద్దను మూడువేళ్ల మధ్యగా బుజ్జగిస్తున్నట్టు జారవిడుస్తూ, మణికట్టుతో మాయాజాలం చేస్తూ.. వస్త్రంపై సకినం చుట్టాలి. పొందికగా అల్లుతూ, పద్ధతిగా చుట్టాలి. ఇలా చుట్టడంలో పట్టున్న పెద్దమ్మకు సంక్రాంతి సమయంలో తీరిక ఉండదు. వాడకట్టంతా ఆమె జాడ కోసం ఎదురుచూస్తుంటుంది. ఆమె అనుగ్రహం కోసం పడిగాపులు కాస్తుంటారు జనాలు. పెద్దమ్మకు తీరిక ఉన్న రోజునే మూకుడు పెట్టుకుంటామని బతిమాలుకుంటారు. 'మీ ఇంట్లో మూకుడున్న రోజు.. మేమంతా సాయంగా వస్తామ'ని మాటిస్తారు. 'ఇంట్లో పని ముగించుకున్న తర్వాత వస్తాలే!' అని ఆమె అన్నదో లేదో.. దణ్నం పెట్టేసి.. పిండి సిద్ధం చేయడానికి పొలోమని వెళ్లిపోతారు.

ఆ పెద్దమ్మ రావడంతోనే.. అంతా అలెర్ట్ అవుతారు. ఆ కళ గల మనిషి... పాత సినిమాల్లో అన్నపూర్ణమ్మ టైపు మెత్తటి మనస్తత్వం ఉన్నదైతే, వీళ్లకు పెద్ద రిలీఫ్. ఎన్నైనా సకినాల పర్వం సజావుగా ముగిస్తే అదే పదివేలు.

సకినాలు మూకుడు నుంచి దించగానే.. కాస్త దోరగా, ఇంకాస్త మెత్తగా కటుకులా మారాయేమో అని దడ పుట్టిస్తాయి. కాస్త వేడి చల్లారాక గానీ, అసలు బురబురలు మొదలుకావు. బోల్డ్‌గా చుట్టేస్తే బోలుగా వస్తాయనుకుంటే పొరపాటు. అలాగని పీలగా చుడితే.. అసలుకే ఎసరొస్తుంది. అతి మందం కాకుండా, మరీ మంద్రంగా కాకుండా... ఖరహరప్రియ జన్యమైన మధ్యమావతి రాగంలా కరాగ్రం నుంచి పిండిముద్ద ముద్దుగా దిగాలి. ఆ రాగంలోని ఐదు స్వరాల్లా ఐదు చుట్లు లయ తప్పకుండా శ్రుతిలో తిప్పాలి. అప్పుడు.. అదే రాగంలో అన్నమయ్య కట్టిన అదివో అల్లదివో శ్రీహరివాసం కీర్తనంత గొప్పగా సకినాలు సిద్ధమవుతాయి.

# జెన్ జీల నయా ట్రెండ్ - ట్రావెలింగ్‌లోనూ తమదైన మార్క్?!



ఈ తరం యువత విహారయాత్రల్లోనూ కొత్తదనం వెతుక్కుంటున్నారు. సందర్శక ప్రాంతాలకు వెళ్లామా, చూసొచ్చామా అని కాకుండా, ప్రత్యేకమైన ఇష్టాయిష్టాలు, అభిరుచులను పరిగణనలోకి తీసుకొని విహారయాత్రలకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ట్రావెలింగ్?లోనూ కొత్త ట్రెండ్స్ కొనసాగుతున్నాయి. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

టెక్ డ్రైవ్ ట్రావెల్ : ఏదైనా కొత్త ప్రదేశానికి వెళ్లాలనుకుంటే ముందుగానే ఇంటర్నెట్, గూగుల్ యాప్?, ఏఐని ఉపయోగించి అక్కడ చూడాల్సిన ప్రాంతాలను వర్చువల్?గా చూసేస్తున్నారు. ఆ మేరకు ట్రావెలింగ్?కు ప్లాన్ చేస్తున్నారు. ఆయా ప్రాంతాలకు వెళ్లినప్పుడు గైడ్? లేదా స్థానికుల నుంచి సాయం తీసుకోకుండా యాప్స్ ద్వారా భాషను అర్థం చేసుకుంటున్నారు.

***ఆఫ్ గ్రిడ్ :*** బాగా ప్రాముఖ్యత ఉన్న ప్రాంతాలను చూడటానికే చాలామంది ఆసక్తి చూపిస్తుంటారు. దీంతో ఆయా ప్రాంతాల్లో పర్యాటకుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అయితే, జెన్? జీలు మాత్రం అలాంటి ప్రాంతాలకు వెళ్లడానికి ఆసక్తి చూపట్లేదు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందని, ఎవరికీ పెద్దగా తెలియని చోట్లకి వెళ్లాలనుకుంటున్నారు.

చిన్న వయసులోనే చర్మం ముడతలు పడుతోందా? - ఈ నేచురల్? టిప్స్? పాటిస్తే బెటర్!?

**ప్యాషన్ :** హాలిడేస్ వచ్చాయని ఏదో ఒక ప్రాంతానికి వెళ్లొద్దామనే ఆలోచనను పక్కన పెట్టేస్తున్నారు. వారి ఇష్టాయిష్టాలు, అభిరుచికి తగిన ప్రాంతాన్ని వెతికి మరీ వెళ్తున్నారు. కొందరైతే సంస్కృతీ సంప్రదాయాలను తెలుసుకోవడానికి, ప్రశాంతతం కోసం కొన్ని ప్రదేశాలను ఎంపిక చేసుకని మరీ విహారయాత్రలకు వెళ్తున్నారు.

**క్వైట్‌కేషన్** : వృత్తి ఉద్యోగాల్లో పని ఒత్తిడికి గురవుతున్న వారంతా ప్రపంచానికి, డిజిటల్ వినియోగానికి దూరంగా ప్రశాంతమైన వాతావరణంలో సేదతీరాలని భావిస్తున్నారు. అందుకే, ప్రజలు ఉండని ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలకు ఎంచుకుంటున్నారు. అన్ని ఒత్తిళ్లను పక్కన పెట్టి విశ్రాంతి తీసుకుంటున్నారు.

**రోడ్ ట్రిప్స్** : రైలు, విమానాల్లో విహారయాత్రకు వెళ్లడం ఓల్డ్? ఫ్యాషన్ అంటున్నారు జెన్?జీ. ఈ తరం యువత ఎంత దూరమైనా సొంత బైకులు, కార్లలో వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. దారి పొడవునా కొత్త ప్రదేశాలను సందర్శిస్తూ తమను తాము తెలుసుకోవాలని భావిస్తున్నారు.

**సెట్ జెట్టింగ్** : సినిమాల్లో చూపించే కొన్ని లొకేషన్స్ అందరిని అబ్బురపరిచేలా ఉంటాయి. కథలు, నవలల్లోని ప్రాంతాల గురించి వివరిస్తుంటారు. అలాంటి ప్రాంతాలను చూడటానికి ఈ తరం యువతీ యువకులంతా ఆసక్తి చూపిస్తున్నారు. టైం దొరికితే చాలు, ఆయా ప్రాంతాలకు బ్యాగ్ సర్దుకొని బయలుదేరుతున్నారు.

అడ్వెంచర్ : ఈ తరం యువత సాహసకృత్యాలు చేసేందుకు బాగా ఇష్టపడుతున్నారు. అందుకే, రోజూ చేసే పనులకు బ్రేక్ ఇచ్చి అడ్వెంచర్ ట్రావెలింగ్ చేస్తున్నారు. ట్రెక్కింగ్, హైకింగ్, మౌంటెన్ క్లైంబింగ్, స్కూబా డైవింగ్, స్కై డైవింగ్.. ఇలా సాధారణ జీవితానికి భిన్నంగా, కొత్త ప్రదేశాలను సందర్శించడం లేదా కొత్త పనులు చేయడం వల్ల కలిగే అనుభూతిని ఆస్వాదిస్తున్నారు.



# ఇషాన్ కిషన్ కాబోయే భార్య ఈమెనే!

భారత యువ క్రికెటర్ ఇషాన్ కిషన్.. మైదానంలో తన మెరుపు బ్యాటింగ్‌తోనే కాకుండా తన వ్యక్తిగత జీవితంతోనూ వార్తల్లో నిలుస్తున్నాడు. ముఖ్యంగా 2026 టీ20 ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా ఘనవిజయం సాధించిన తర్వాత ఇషాన్ కిషన్ తన ప్రియురాలు అదితి హుండియాతో కలిసి సంబరాలు చేసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో ఇప్పుడు సెన్సేషన్‌గా మారాయి.భారత యువ క్రికెటర్ ఇషాన్ కిషన్.. మైదానంలో తన మెరుపు బ్యాటింగ్‌తోనే కాకుండా తన వ్యక్తిగత జీవితంతోనూ వార్తల్లో నిలుస్తున్నాడు. ముఖ్యంగా 2026 టీ20 ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా ఘనవిజయం సాధించిన తర్వాత ఇషాన్ కిషన్ తన ప్రియురాలు అదితి హుండియాతో కలిసి సంబరాలు చేసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో ఇప్పుడు సెన్సేషన్‌గా మారాయి. టీమిండియా ఓపెనర్ ఇషాన్ కిషన్, ప్రముఖ మోడల్ అదితి హుండియా గత కొంతకాలంగా లవ్‌లో ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం వీరిద్దరి మధ్య వయసు వ్యత్యాసం గురించి సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. ఇషాన్ అభిమానులు ఆశ్చర్యపరిచే విషయం ఏమిటంటే.. ఇషాన్ కిషన్ తన ప్రియురాలు అదితి కంటే వయసులో చిన్నవాడు. టీమ్‌ఇండియా క్రికెటర్ ఇషాన్ కిషన్ 1998లో జన్మించాడు. కానీ, ఆయన ప్రేయసి అదితి హుండియా మాత్రం 1997లో జన్మించింది. వీరిద్దరి మధ్య ఒక సంవత్సరం వయసు వ్యత్యాసం ఉంది. సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజ క్రికెటర్ల బాటలోనే ఇషాన్ కూడా తనకంటే వయసులో పెద్దదైన మహిళతో ప్రేమలో పడటం విశేషం. ఎవరీ అదితి హుండియా రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందిన అదితి హుండియా ఫ్యాషన్ ప్రపంచంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమె ఒక ప్రముఖ మోడల్, వ్యాపారవేత్త. 2017లో మిస్ ఇండియా ఫైనలిస్ట్‌గా నిలిచిన అదితి, 2018లో 'మిస్ దివా సుప్రానేషనల్' టైటిల్‌ను గెలుచుకున్నారు. అదే విధంగా 2019లో అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. ఐపీఎల్ మ్యాచ్‌ల నుంచి అంతర్జాతీయ మ్యాచ్‌ల వరకు ఇషాన్‌కు మద్దతుగా ఆమె ఎప్పుడూ స్టేడియంలో కనిపిస్తూనే ఉంటారు. తాజాగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన 2026 టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై భారత్ చారిత్రాత్మక విజయం సాధించింది. ఈ కీలక మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ హాఫ్ సెంచరీతో అదరగొట్టారు. భారత్ ట్రోఫీ గెలిచిన తర్వాత, మైదానంలో ఇషాన్ తన కుటుంబ సభ్యులు, అదితితో కలిసి దిగిన ఫోటోలు వైరల్ అయ్యాయి. వీరిద్దరి కెమిస్ట్రీని చూసి అభిమానులు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలుపుతున్నారు.





# అర్ష్‌దీప్ సింగ్‌కు ఐసీసీ ఫైన్..!

టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌కు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) భారీ షాక్ ఇచ్చింది. టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ మ్యాచ్ సందర్భంగా.. ఐసీసీ ప్రవర్తన నియమావళి ఉల్లంఘించినందుకు గానూ అతడికి జరిమానా విధించింది. అతడి మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత విధించింది. అంతేకాదు అతడి అకౌంట్‌లో ఓ డీమెరిట్ పాయింట్‌ను కూడా చేర్చింది.మార్చి 8వ తేదీ, ఆదివారం రోజున అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 11వ ఓవర్‌ను.. భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్ వేశాడు. అప్పుడు క్రీజ్‌లో న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ ఉన్నాడు. ఇక అర్ష్‌దీప్ సింగ్ వేసిన రెండు బంతులను వరుసగా డారిల్ మిచెల్ సిక్సర్లుగా మలిచాడు. దీంతో అర్ష్‌దీప్ తీవ్ర అసహనానికి గురయ్యాడు. ఆ తరువాత వేసిన మూడవ బంతిని మిచెల్ షాట్ ఆడగా.. బాల్‌ను అర్ష్‌దీప్ ఆపాడు. వెంటనే బాల్‌ను వికెట్ల పైకి విసరకుండా మిచెల్ పైకి విసిరాడు. దీనిపై మిచెల్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఏంటి అన్నట్లుగా అర్ష్‌దీప్ సింగ్‌ను ప్రశ్నించాడు. అర్ష్‌దీప్ మాత్రం ఏమీ పట్టించుకోకుండా, కనీసం సారీ చెప్పకుండా తిరిగి తరువాత బంతిని వేసేందుకు వెళ్లిపోయాడు. అయితే.. టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాత్రం డారిల్ మిచెల్ వద్దకు వెళ్లి అతడికి సర్దిచెప్పాడు. అంపైర్ నచ్చజెప్పడంతో ఓవర్ పూర్తి కాగానే మిచెల్‌కు అర్ష్‌దీప్ సింగ్ క్షమాపణ చెప్పాడు. తాను కావాలని బంతిని విసరలేదని, బాల్ స్వింగ్ అయి మిచెల్‌ను తాకిందని, ఇందుకు అతడికి సారీ చెప్పినట్లు మ్యాచ్ అనంతరం అర్ష్‌దీప్ సింగ్ చెప్పాడు. అయితే ఐసీసీ ప్రవర్తన నియమావళి ఉల్లంఘించినందుకు గానూ అర్ష్‌దీప్ సింగ్‌కి జరిమానా విధించింది. అతడి మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత విధించింది. అంతేకాదు అతడి అకౌంట్‌లో ఓ

# టీమ్‌ఇండియాకు బీసీసీఐ భారీ నజరానా



టీ20 ప్రపంచకప్‌లో విశ్వవిజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) భారీ నగదు బహుమతిని ప్రకటించింది. 2026 ఐసీసీ టీ20 ప్రపంచకప్‌ను విజయవంతంగా కైవసం చేసుకున్న టీమ్‌ఇండియాకు మొత్తం రూ.131 కోట్ల నజరానా ఇవ్వనున్నట్లు బీసీసీఐ మంగళవారం వెల్లడించింది. ఈ మొత్తాన్ని జట్టులోని ఆటగాళ్లు, కోచింగ్ స్టాఫ్, ఇతర సపోర్ట్ సిబ్బందికి పంచనున్నారు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై భారత్ అద్భుత విజయం సాధించింది. కీలక మ్యాచ్‌లో భారత జట్టు సమష్టి ప్రదర్శనతో 96 పరుగుల భారీ తేడాతో కివీస్‌ను ఓడించి టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ విజయంతో భారత్ వరుసగా రెండోసారి టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకోవడమే కాకుండా టోర్నీ చరిత్రలోనే అరుదైన రికార్డును కూడా నెలకొల్పింది. ఈ విజయం ద్వారా టీమ్‌ఇండియా టీ20 ప్రపంచకప్‌ను మొత్తం మూడు సార్లు గెలిచిన తొలి జట్టుగా నిలిచింది. గతంలో 2007లో తొలి టీ20 ప్రపంచకప్‌ను గెలిచిన భారత్, తర్వాత మళ్లీ 2024లో టైటిల్ సాధించింది. ఇప్పుడు 2026లో మరోసారి విజేతగా నిలిచి ప్రపంచ క్రికెట్‌లో తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించింది. జట్టు అద్భుత ప్రదర్శనకు గుర్తింపుగా బీసీసీఐ ఈ భారీ నగదు బహుమతిని ప్రకటించింది. రూ.131 కోట్ల మొత్తం నగదును ప్రధానంగా 15 మంది ఆటగాళ్లకు ఇవ్వనున్నారు. అదనంగా ప్రధాన కోచ్, సహాయక కోచ్‌లు, ఫిజియో, ట్రైనర్లు, ఇతర సపోర్ట్ స్టాఫ్‌కు కూడా వారి హోదా ఆధారంగా వాటాలను కేటాయించనున్నారు. టీమ్‌ఇండియా ఈ విజయంతో ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానుల ప్రశంసలు అందుకుంది. టోర్నమెంట్ మొత్తం భారత జట్టు స్థిరమైన ప్రదర్శనతో ముందుకు సాగింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో సమతూకంగా రాణిస్తూ ప్రత్యర్థి జట్లపై ఆధిపత్యం చాటింది.

# ప్రమాదంలో కోచ్ దిలీప్ భవితవ్యం

టీ20 ప్రపంచకప్ 2026లో భారత జట్టు తిరుగులేని విజయాన్ని సాధించి ముచ్చటగా మూడోసారి విశ్వవిజేతగా నిలిచింది. ఈ చారిత్రాత్మక విజయం తర్వాత ఆటగాళ్లపై కాసుల వర్షం కురుస్తోంది. అజేయంగా టోర్నీని ముగించిన సూర్యకుమార్ యాదవ్ సేనకు బీసీసీఐ ఇప్పటికే రూ.131 కోట్ల భారీ నజరానా ప్రకటించింది. అయితే, ఒకవైపు ఈ సంబరాలు జరుగుతుండగానే.. మరోవైపు జట్టులోని ఒక కీలక వ్యక్తి భవితవ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఆయనే టీమిండియా ఫీల్డింగ్ కోచ్ టి.దిలీప్.భారత జట్టు ప్రపంచకప్ గెలిచినప్పటికీ, టోర్నీ పొడవునా టీమిండియా ఫీల్డింగ్ తీరు విమర్శలకు గురైంది. ఈ టోర్నీలో అత్యధిక క్యాచ్‌లు చేజార్చిన జట్టుగా భారత్ నిలవడం ఆందోళన కలిగిస్తోంది. ఫైనల్‌లో కూడా ఫీల్డింగ్ తప్పిదాలు స్పష్టంగా కనిపించాయి. 2021 నుంచి జట్టుతో ఉన్న టి. దిలీప్ కాంట్రాక్ట్ జూన్ 2026తో ముగియనుంది. ఈ నేపథ్యంలో, అతనిని కొనసాగిస్తారా లేక కొత్త ముఖాన్ని వెతుక్కుంటారా అన్నది ఇప్పుడు బీసీసీఐ ముందున్న పెద్ద ప్రశ్న. వాస్తవానికి, టి.దిలీప్ ప్రస్థానం ఎన్నో మలుపులతో సాగింది. రాహుల్



ద్రవిడ్ హయాంలో ఎంట్రీ ఇచ్చిన ఆయన, 2024 టీ20 వరల్డ్ కప్ తర్వాత తప్పుకోవాల్సి ఉంది. అయితే అప్పుడు ఆయన పదవీకాలాన్ని మార్చి 2025 వరకు పొడిగించారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఫీల్డింగ్ వైఫల్యాల వల్ల మధ్యలోనే ఆయనను తొలగించినప్పటికీ, కెప్టెన్ రోహిత్ శర్మ జోక్యం చేసుకుని గౌతమ్ గంభీర్, బోర్డుని రిక్వెస్ట్ చేయడంతో దిలీప్‌కు మరో ఏడాది ఎక్స్‌టెన్షన్ లభించింది. ఇంగ్లాండ్ పర్యటన నుంచి ఆయన మళ్లీ బాధ్యతలు చేపట్టారు. కానీ ఇప్పుడు వరల్డ్ కప్ ముగియడం, ఫీల్డింగ్ ప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో బోర్డు పునరాలోచనలో పడింది. గతంలోనే టి.దిలీప్‌కు ప్రత్యామ్నాయంగా విదేశీ ఫీల్డింగ్ కోచ్ కోసం బీసీసీఐ వేట సాగించింది. కానీ సరైన అభ్యర్థి దొరకకపోవడంతో మళ్లీ దిలీప్‌కే అవకాశం ఇచ్చారు. హైదరాబాద్‌కు చెందిన దిలీప్, 2007 నుంచి 2019 వరకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో, ఆపై ఎన్ సీఏలో పనిచేసిన అనుభవం ఉన్నప్పటికీ.. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో ఇతర జట్లతో పోటీ పడాలంటే మరింత అధునాతన ఫీల్డింగ్ మెళకువలు అవసరమని బోర్డు భావిస్తోంది. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కోసం కూడా కొత్త కోచ్‌ల కోసం దరఖాస్తులు ఆహ్వానించడం చూస్తుంటే, టీమిండియా ప్రధాన జట్టులోకి కూడా కొత్త ఫీల్డింగ్ కోచ్ వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# స్వయంకృతపరాధంతో న్యూజిలాండ్ ఓటమి

**• టీమిండియా మాజీ వికెట్ కీపర్ సబా కరీం**

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో న్యూజిలాండ్ స్వయంకృతపరాధంతో విజేతగా నిలవలేకపోయిందని టీమిండియా మాజీ వికెట్ కీపర్ సబా కరీం అన్నాడు. వ్యూహాత్మక తప్పిదాలతో ఐసీసీ టైటిల్ గెలిచే అవకాశాన్ని చేజార్చుకుందని అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ చేసిన మూడు తప్పిదాలు ఆ జట్టు ఓటమిని శాసించాయని తెలిపాడు. అహ్మదాబాద్ వేదికగా ఆదివారం జరిగిన ఫైనల్లో భారత్ 96 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన సంగతి తెలిసిందే. ఈ గెలుపుతో టీమిండియా వరుసగా రెండో టైటిల్ గెలవడంతో పాటు మూడో ట్రోఫీని ఖాతాలో వేసుకుంది. అంతేకాకుండా సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్ గెలిచిన తొలి జట్టుగా చరిత్ర సృష్టించింది. మరోవైపు న్యూజిలాండ్ మరోసారి రన్నరప్‌గా సరిపెట్టుకుంది. ఓ యూట్యూబ్ ఛానెల్ వేదికగా ఫైనల్ మ్యాచ్‌ను విశ్లేషించిన సబా కరీం అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుందని చెప్పాడు. 'సౌతాఫ్రికాతో మ్యాచ్‌లో న్యూజిలాండ్ ప్రదర్శించిన వ్యూహాత్మక చాతుర్యం ఫైనల్లో కనిపించలేదు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడమే న్యూజిలాండ్ చేసిన మొదటి తప్పు. ఈ ప్రపంచకప్‌లో భారత్ ఒకే ఒక్క మ్యాచ్‌లో ఓడింది. అది కూడా అహ్మదాబాద్ వేదికగానే సౌతాఫ్రికాతో ఛేజింగ్‌లో తెలిపోయింది. అది తెలిసి కూడా న్యూజిలాండ్ బౌలింగ్ ఎంచుకొని తప్పిదం చేసింది. న్యూజిలాండ్ ముందుగా బ్యాటింగ్ చేయాల్సింది. కానీ వారు మంచి అవకాశాన్ని చేజార్చుకున్నారు.రైట్ ఆర్మ్ ఆఫ్ బ్రేక్ బౌలర్ అయిన కోల్ మెక్కాన్చీని తుది జట్టు నుంచి తప్పించడం న్యూజిలాండ్ చేసిన రెండో తప్పిదం. సౌతాఫ్రికాతో మ్యాచ్‌లో మెక్కాన్చీని అద్భుత బౌలింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. గ్లేన్ ఫిలిప్స్‌ను రెండో ఓవర్‌లో బౌలింగ్ చేయించడం న్యూజిలాండ్ చేసిన తప్పిదం. ఆ ఓవర్‌లో అతను ఐదు పరుగులే ఇచ్చినా.. మళ్లీ బౌలింగ్ ఇవ్వలేదు.కెప్టెన్‌గా మిచెల్ సాంట్నర్ మైదానంలో చేసిన మూడు అతి పెద్ద వ్యూహాత్మక తప్పిదాలు ఇవే. అతను ఇలా చేయడం వింతగా అనిపించింది.



# ఫైట్ మాస్టర్‌తో గోపీచంద్ క్రేజీ ప్రాజెక్ట్!

టాలీవుడ్ స్టార్ హీరోల్లో రేసులో వెనకబడి ఉన్న స్టార్ గోపీచంద్. మ్యాచో మ్యాన్‌గా పేరు తెచ్చుకున్న ఈ హీరో గత కొంత కాలంగా భారీ కమర్షియల్ బ్లాక్ బస్టర్ కోసం ఎదురు చూస్తున్నారు. హీరోగా కెరీర్ ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ కమర్షియల్ స్టార్‌ల జాబితాలో చేరలేకపోతున్నారు. టీ.కృష్ణ వారసుడిగా అరంగేట్రం చేసినా మొదట్లో చూపించిన స్థాయిలో వేగం చూపించలేకపోతున్నారు. సక్సెస్‌లు కూడా అదే స్థాయిలో ఆయనతో దోబూచులాడుతున్నాయి.

తన తరువాతే కెరీర్ స్టార్ట్ చేసిన హీరోలంతా రేసులో ఓవర్ టేక్ చేసేసి ముందుకు దూసుకుపోతున్నా గోపీచంద్‌కు మాత్రం కాలం కలిసి రావడం లేదు. దీంతో ఇప్పటి వరకు స్టార్స్ జాబితాలో చేరే కమర్షియల్ బ్లాక్ బస్టర్‌ని దక్కించుకునే పనిలో ఉన్నారు. -ఘాజీ- ఫేమ్ సంకల్ప్ రెడ్డితో ప్రస్తుతం ఓ భారీ సినిమాకు శ్రీకారం చుట్టారు. ఇది గోపీచంద్ నటిస్తున్న 33వ సినిమా. దీన్ని భారీ స్థాయిలో ప్లాన్ చేశారు. సంకల్ప్ రెడ్డి -ఘాజీ- తరువాత మళ్లీ ఆ స్థాయి సక్సెస్‌ని సొంతం చేసుకోలేకపోయారు. దీంతో ఈ సారి ఎలాగైనా షూర్ షాట్ బ్లాక్ బస్టర్‌ని ఖాతాలో వేసుకుని మళ్లీ ట్రాక్‌లోకి రావాలనే ప్రయత్నాల్లో భాగంగా ఈ మూవీని అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. రీతువర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. 25 రోజుల పాటు క్లైమాక్స్‌ని షూట్ చేయబోతున్నారు. దీనికి ముగ్గురు ఫైట్ మాస్టర్లు వర్క్ చేస్తున్నారు. సంకల్ప్, గోపీచంద్ గత చిత్రాలకు పూర్తి భిన్నంగా హై ఓల్టేజ్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీ ఇంటర్వెల్ బ్యాంగ్ కూడా సరికొత్తగా ఉంటుందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ మూవీతో పాటు గోపీచంద్ మరో భారీ యాక్షన్ డ్రామాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. ఈ మూవీ ద్వారా క్రేజీ ఫైట్ మాస్టర్ వెంకట్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. గోపీచంద్‌ని దృష్టిలో పెట్టుకునే సరికొత్త నేపథ్యంలో ఆయన కథని రాసుకున్నారట. ఇటీవలే ఆయనకు వినిపించడం, ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చేయడం జరిగిందని తెలిసింది. ఈ భారీ యాక్షన్ డ్రామాని -యాత్ర- మూవీని నిర్మించిన 70 ఎం.ఎం బ్యానర్‌పై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మించనున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ మొదలు పెట్టిన టీమ్ ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్‌ని జూన్ నుంచి ప్రారంభించాలని ప్లాన్ చేస్తోందట. ఇందులో గోపీచంద్‌కు జోడీగా నటించే హీరోయిన్ ఎవరు? కీలక పాత్రల్లో ఎవరెవరు నటిస్తారు? వంటి వివరాలతో పాటు సాంకేతిక నిపుణుల వివరాల్ని టీమ్ త్వరలోనే అధికారికంగా వెల్లడించనుంది.

# 'రణబాలి' సాంగ్ కి పెరుగుతూపోతున్న క్రేజ్!



'రణబాలి' సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అటు విజయ్ దేవరకొండ అభిమానులు .. ఇటు రష్మిక ఫ్యాన్స్ ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. పెళ్లి తరువాత వాళ్లిద్దరి కాంబినేషన్ లో వస్తున్న మొదటి సినిమా ఇది కావడమే అందుకు కారణం. ఇటీవల విజయ్ దేవరకొండ - రష్మిక పెళ్లి సందర్భంగా, ఈ సినిమా నుంచి ఒక సాంగ్ వీడియోను విడుదల చేశారు. ఇది పెళ్లి నేపథ్యంలో చిత్రీకరించిన పాట కావడం విశేషం.

'ఏందయ్యో సామి' అంటూ ఈ పాట సాగుతుంది. అజయ్ - అతుల్ స్వరపరిచిన ఈ బాణీ, యూత్ కి చాలా ఫాస్టుగా కనెక్ట్ అయింది. రొమాంటిక్ మెలోడీగా సాగే ఈ పాటను చాలా అందంగా చిత్రీకరించారు. సాహిత్యం పరంగా కూడా ఈ పాట మంచి మార్కులు కొట్టేసింది. పెళ్లి సందర్భంలో వచ్చిన పాట కావడం వలన, ఈ పాట ఎక్కువమందికి రీచ్ అయ్యుండొచ్చని కొంతమంది అనుకున్నారు. అయితే రోజులు గడుస్తున్నా కొద్దీ ఈ పాటను ఆస్వాదించేవారి సంఖ్య పెరుగుతూ వెళ్లడం విశేషం. యూత్ ఇప్పుడు ఈ సాంగ్ ను ఎక్కువగా వింటోంది .. చూస్తోంది. ఈ మధ్య కాలంలో వచ్చిన మధురమైన మెలోడీగా ఈ పాటను గురించి చెప్పుకుంటున్నారు. ఆంగ్లేయుల కాలంలో వారి అరాచకాన్ని ఎదిరించి నిలిచిన ఒక రాయలసీమ వీరుడి కథ ఇది. ఆయన భార్య జయమ్మ పాత్రలో రష్మిక కనిపించనుంది. సెప్టెంబర్ 11వ తేదీన ఈ సినిమాను భారీస్థాయిలో విడుదల చేయనున్నారు.

# ఇన్‌స్టా వేధింపులు..

## పోలీసులకు ఫిర్యాదు చేసిన లావణ్య త్రిపాఠి



ప్రముఖ నటి లావణ్య త్రిపాఠి కొణిదెల సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న వేధింపులపై కఠిన చర్యలకు ఉపక్రమించారు. తనను, తన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని అసభ్యకర పోస్టులు, కామెంట్లు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆమె హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు.గత కొంతకాలంగా 'పర్పుల్ క్రెయాన్ 00' అనే ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా తన వ్యక్తిగత జీవితం, నైతిక విలువలను కించపరిచేలా పోస్టులు పెడుతున్నారని లావణ్య తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అత్యంత అసభ్య పదజాలంతో కామెంట్లు చేస్తూ తన ప్రతిష్ఠకు భంగం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని ఆమె పోలీసులకు వివరించారు. ఈ వేధింపులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వివాదాస్పద పోస్టులను వెంటనే తొలగించాలని ఆమె కోరారు.లావణ్య ఫిర్యాదును స్వీకరించిన సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఐటీ చట్టంలోని సెక్షన్ 67తో పాటు, భారత న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్లు 78, 79 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సదరు ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను నిర్వహిస్తున్న నిందితులను గుర్తించేందుకు సాంకేతిక ఆధారాలతో విచారణ జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

# సమ్మర్ వేళ హీట్ పుట్టిస్తున్న ప్రభాస్ బ్యూటీ!



సీజన్ కి తగ్గట్టుగా ఫాలోవర్స్ ను పెంచుకోవడానికి అటు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ మరింత క్రేజ్ దక్కించుకుంటున్నారు సెలబ్రిటీలు. ముఖ్యంగా అకౌంట్ ఉంటే చాలు తమ అందాలు ఆరబోస్తూ.. అటు దర్శక నిర్మాతల కంట్లో కూడా పడుతున్నారని చెప్పాలి. ఈ క్రమంలోనే ఎంతోమంది హీరోయిన్స్ సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ గ్లామర్ వలకబోస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు . పైగా పబ్లిక్ ఈవెంట్లలో, సినిమా ఫంక్షన్లలో సందడి చేసిన ఈ ముద్దుగుమ్మలు. అందుకు సంబంధించిన ఫోటోలను తాజాగా తమ ఇన్స్టాగ్రామ్ ఖాతాల ద్వారా షేర్ చేస్తూ అభిమానులకు మంచి అందాల ట్రీట్ ఇస్తున్నారని చెప్పాలి.దిలా ఉండగా తాజాగా ప్రభాస్ బ్యూటీగా పేరు దక్కించుకున్న రిద్ధి కుమార్.. ఇన్స్టాగ్రామ్ వేదికగా పంచుకున్న కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో మరింత వైరల్ గా మారుతున్నాయి. హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన స్లీవ్ లెస్ లెహంగా ధరించిన ఈమె.. ముత్యాలతో అద్భుతంగా రూపొందించిన ఈ డ్రెస్. తన మేనిఛాయతో అందాలు ఒలకబోస్తూ ప్రేక్షకులను మరింత మెస్మరైజ్ చేస్తోంది. ముఖ్యంగా నెక్ ను గ్రీన్ కలర్ స్టోన్ చైన్ తో ఫుల్ ఫిల్ చేసింది. మొత్తానికైతే రిద్ధి కుమార్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తోంది అనడంలో సందేహం లేదు. తన అందాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తూ సమ్మర్ వేళ మరింత హీట్ పుట్టిస్తుంది అని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు ఇకపోతే తాజాగా నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఒక ఈవెంట్ కి హాజరైన ఈమె. అక్కడ వివిధ రంగాలలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి అవార్డులు అందుకున్న మహిళలను కలిసినందుకు తాను ఎంతో గర్వంగా ఫీల్ అవుతున్నాను అంటూ క్యాప్షన్ గా రాసుకొచ్చింది. ఇక ప్రస్తుతం రిద్ధి కుమార్ షేర్ చేసిన ఈ ఫోటోలు, ఇచ్చిన క్యాప్షన్ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. మహారాష్ట్రలోని షిర్డి సమీపంలో ఉన్న కోపర్గావ్ ప్రాంతంలో ఒక సైనిక కుటుంబంలో జన్మించింది. ఈమె తండ్రి భారత సైన్యంలో అధికారి కాగా, ఈమె పూణేలోని ఫెర్గ్యూసన్ కళాశాల నుండి తత్వశాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీ అందుకుంది. సినిమాలోకి రాకముందు మోడల్ గా పనిచేసిన ఈమె.. పలు ఫ్యాషన్ షోలు , ప్రాంతీయ అందాల పోటీల్లో పాల్గొనింది. 2018లో రాజ్ తరుణ్ సరసన లవర్ అనే చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈమె.. ఆ తర్వాత విరాజ్ అశ్విని సరసన అనగనగా ఓ ప్రేమ కథలో కనిపించింది. ఇకపోతే ప్రసిద్ధ క్యాడ్బరీ డైరీ మిల్క్ యాడ్ లో కూడా కనిపించిన రిద్ధి ఇటీవల ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వచ్చిన ది రాజా సాబ్ సినిమాలో హీరోయిన్ గా నటించి ఆకట్టుకుంది. ఇందులో రిద్ధి తో పాటు నిధి అగర్వాల్ , మాళవిక మోహనన్ కూడా నటించిన విషయం తెలిసిందే. అటు టెలివిజన్ సిరీస్ లలో కూడా నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది రిద్ధి కుమార్.




# 'ఉస్తాద్ భగత్ సింగ్'కు యు /ఏ సర్టిఫికెట్...

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా విడుదలకు రంగం సిద్ధమైంది. తాజాగా ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్ సీ) ఈ సినిమాకు యు /ఏ సర్టిఫికేట్ జారీ చేసింది. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ ఓ కొత్త పోస్టర్‌తో అధికారికంగా ప్రకటించింది.ఈ సినిమా రన్ టైమ్ 2 గంటల 29 నిమిషాలుగా ఖరారైంది. హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు.వాస్తవానికి ఈ సినిమాను మార్చి 26న విడుదల చేయాలని మొదట భావించారు. అయితే, అదే తేదీకి రావాల్సిన 'టాక్సిక్' అనే మరో సినిమా వాయిదా పడటంతో, ఆ స్లాట్‌ను 'ఉస్తాద్ భగత్ సింగ్' దక్కించుకుంది. దీంతో ఉగాది పండుగను పురస్కరించుకుని మార్చి 19నే ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఇదే రోజున రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్ 2' కూడా విడుదల కానుండటంతో బాక్సాఫీస్ వద్ద పోటీ నెలకొంది.ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ పాటలు స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. సెన్సార్ పనులు కూడా పూర్తి కావడంతో, ప్రమోషన్ల వేగాన్ని పెంచి, ప్రకటించిన తేదీకి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.

# 'ఇంకా ఏం అనుకోలేదు'..

## టైటిల్ తోనే ఫుల్ బజ్!




కొన్ని సినిమాలకు టైటిల్ అనౌన్స్ చేసి వెంటనే ఆడియన్స్ లో బజ్ క్రియేట్ అవుతుంది. తాజాగా ప్రకటించిన ఇంకా ఏం అనుకోలేదు అనే సినిమా కూడా అలాంటి ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ గా మారింది. ఆ మూవీ టైటిల్ అనౌన్స్మెంట్ వీడియో విడుదలై సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. ఫన్నీ డైలాగులు, మీమ్ స్టైల్ హ్యూమర్, పాత రోజులను గుర్తు చేసే ఎలిమెంట్స్ తో రూపొందించిన వీడియో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. సాధారణంగా ఒక సినిమా టైటిల్ అనౌన్స్మెంట్ అంటే పోస్టర్ విడుదల చేయడం లేదా చిన్న వీడియోతో చేస్తుంటారు మేకర్స్. అయితే ఇంకా ఏం అనుకోలేదు మేకర్స్.. ఒక ఎంటర్టైన్మెంట్ ప్యాక్డ్ వీడియో తీసుకొచ్చారు. మీమ్స్ తో నిండిన ఫన్నీ సీన్స్, కామెడీ డైలాగ్స్, పాత ఈటీవీ ప్రోగ్రామ్స్ ను గుర్తు చేసే థీమ్ వంటి అంశాలు వీడియోలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా స్వయంగా తమ మీదే సెటైర్లు వేసుకుంటూ చేసిన సీన్స్ ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తుతున్నాయి. ఆ ప్రాజెక్ట్ ను ఈటీవీ విన్ ఒరిజినల్ గా వంశీ నందిపాటి నిర్మిస్తుండగా.. ప్రేక్షకుల అభిరుచులపై ఆయనకు మంచి అవగాహన ఉందని క్లియర్ గా అర్థమవుతుంది. ఆడియన్స్ కు ఏం నచ్చుతుందో అర్థం చేసుకుని అదే తరహాలో ప్రమోషన్స్ ను ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. అందుకే ఇప్పుడు టైటిల్ అనౌన్స్మెంట్ సాధారణంగా కాకుండా వినూత్నంగా చేశారు. అంతేకాదు.. ఫస్ట్ గ్లింప్స్ తోనే మూవీపై సూపర్ బజ్ క్రియేట్ చేశారు. అయితే ఇంకా ఏం అనుకోలేదు బ్రోమాంటిక్ కామెడీ మూవీగా రూపొందుతుందని తెలుస్తోంది. ఫ్రెండ్ షిప్, ఫన్నీ మూమెంట్స్, అల్లరి సన్నివేశాలు ప్రధానంగా ఉండనున్నట్లు తెలుస్తోంది


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com